సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 10 | జనవరి | 2025 | పేజీలు : 17



## నేడు కోటగుళ్లలో ముక్కోటి ఏకాదశి ప్రత్యేక పూజలు



2 లో



# సోలార్ వెలుగులు

మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విరజిమ్మనున్న సోలార్ వెలుగులు

స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగా వాట్ల ఉత్పత్తి



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 09: ఉమ్మడి జిల్లాలో సోలార్ వెలుగులు విరజిమ్మనున్నాయి. మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ పవర్ ప్లాంట్లను కేటాయించాలని ప్రభు త్వం నిర్ణయించింది. స్వయం సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసి 1000 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖల మధ్య ఒప్పందిం కుదిరింది. వీటి స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వమే భూమిని సమకూర్చి రుణ సదుపాయం కల్పించనుంది. స్వయం సంఘాలు మిగతా 2లో..



## జస్టిస్ మౌషుమి భట్టాచార్యకు న్యాయవాద సంఘాల వినతి పత్రం



2 లో



6 లో

## సాంప్రదాయ క్రీడలను కాపాడుకోవాలి

అంతర్జాతీయ స్థాయిలో ఖోఖో పోటీలు నిర్వహించడం అభినందనీయం

క్రీడలపై సీఎం ప్రత్యేక దృష్టి..త్వరలో క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, కొత్త ఎస్హెచ్‌జీ లపై దృష్టి పెట్టండి

రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. దాన కిషోర్

అర్హత ఉన్న ప్రతి ఒక్క మహిళను ఎస్ హెచ్ జీ లలో చేర్పించాలి



2 లో

# సోలార్ వెలుగులు





మొదటి పేజీ తరువాయి..

ఈ అవకాశాన్ని సద్వినియోగించుకుంటే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సోలార్ వెలుగులు విరజిమ్మనున్నాయి. అయితే ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుందని ప్రతి జిల్లాలో 150 ఎకారాలకు తగ్గకుండా పవర్ ప్లాంట్ కు కావాల్సిన భూమిని సేకరించాలని, వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూమల పరి రక్షణ కు అవకాశం ఉం టుందని ప్రభుత్వం భావిస్తుంది. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి వస్తున్న సందర్భంగా వారు వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణా ళికలు సిద్ధం చేసి ప్రభుత్వం వసతులు కల్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. పొదుపు సంఘాల మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మహిళా శక్తి పేరుతో మహిళల వ్యాపారాల ఏర్పాటుకు కార్యచరణ చేపట్టింది. ఈ మేరకు ఇప్పటికే ఆయా జిల్లాల గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. అ యితే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా 17 రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ది. ప్రభుత్వ స్థలాల్లో మహి ళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ను ఏర్పాటు చేయనుంది. ఉమ్మడి జిల్లా లో ప్రభుత్వ ఆదేశాల మేరకు సోలార్ ప్లాంట్ల ఏర్పాటు పై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. స్వయం సహాయక సంఘా లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సోలార్ వెలుగులు విరజిమ్మనున్నాయి. సోలార్ ప్లాంట్లకు కావాల్సిన ప్రభుత్వ భూమి పై అధికారులు దృష్టి సారించి భూసేకరణలో నిమగ్నమైన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మహిళా సంఘాలకు భూములను తక్కువ లీజుకు కేటాయించే అవకాశం ఉంది. ఒక్క మెగా సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సుమారు 4 ఎకరాల స్థలం అవసరం. ఒక్కో ప్లాంట్ కు 10 శాతం మహిళా సంఘాలు చెల్లిస్తే 90 శాతం బ్యాంక్ రుణం ఇప్పించనున్నారు. ఉమ్మడి జిల్లాలోని ఆయా మండలాల పరిధిలోని గ్రామాల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించి డి ఆర్డిఓ కార్యాలయాల నుంచి తహశీల్దార్లకు ప్రభుత్వ స్థలాల ఎంపిక కోసం ప్రతిపాదనలు పంపించారు. అయితే సోలార్ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ యూనిట్ ను రూ. 3.13 చొప్పున ధర డిస్కమ్ ల విద్యుత్ ఉత్పత్తి సంస్థల తో ప్రభుత్వమే కొనుగోలు చేయిస్తుంది. దీంతోమహిళా సంఘాలకు మేరుగైన ఆదాయం వస్తుందని ప్రభుత్వం భావిస్తుంది.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, కొత్త ఎస్హెచ్జీ లపై దృష్టి పెట్టండి



వరంగల్ ప్రతినిధి జనవరి9 మేజర్ న్యూస్(సూర్య): ఎల్ఆర్ఎస్(అనుమతి లేని లే అవుట్లు క్రమబద్ధీకరణ పథకం)దరఖాస్తు పరిష్కారం,కొత్తగా స్వయం సహాయక సంఘాల ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.గురువారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో రాష్ట్రంలోని 142 పురపాలక సంఘాల కమిషనర్ లతో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్సమావేశం నిర్వహించి ఎల్ ఆర్ఎస్ , రెవెన్యూ ,రెవెన్యూ యేతర పన్ను వసూలు లక్ష్యం, ఇప్పటి వరకూ సాధించిన లక్ష్యం,ఇంకా చేయాల్సిన పన్ను వసూళ్లు,భువన సర్వే, మెప్మా కార్యకలాపాల ప్రగతి, తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్ మాట్లాడుతూ ఎల్ ఆర్ఎస్ దరఖాస్తు పరిష్కారం వేగవంతం చేసేందుకు క్లియర్ పట్టా భూములు ఉండి, అనుమతులు లేని లే అవుట్ లను వేగంగా క్రమబద్ధీకరణ చేసేందుకు మొదట ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పారదర్శకంగా,మార్చి నెల చివరికల్లా ఈ ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. దరఖాస్తు దారులు భవన నిర్మాణ అనుమతులు తీసుకునేలా ప్రోత్సహించాలి.అర్హమైన ప్రతి మహిళ ను స్వయం సహాయక సంఘంలో చేర్పించాలని ప్రభుత్వం ఎజెండా గా పెట్టుకుందన్నారు.మెప్మా పరిధిలోని స్వయం సహాయక సంఘాలకుప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 3000 కోట్ల రూపాయలను బ్యాంక్ లింకేజి కింద ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించుకుంటే, ఇప్పటి వరకూ 2500 కోట్ల రూపాయలను సంఘాలకు అందించడం జరిగిందన్నారు.ఫలితంగా ప్రభుత్వం బ్యాంక్ లింకేజ్ లక్ష్యం ను 5000 కోట్లకు పెంచిందన్నారు.మిగతా 2500 కోట్లను సంఘాలకు అందించేందుకు మున్సిపల్ అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు.పురపాలిక పరిధిలో అర్హత ఉండి సంఘంలో సభ్యులు లేని ప్రతి మహిళను కొత్తగా సంఘాలను ఏర్పాటు చేసి సభ్యులుగా చేర్పించాలని చెప్పారు.వచ్చే మార్చి లోగా 50 శాతం మందిని, జూన్ లోగా మిగతా 50 శాతం మందిని మొత్తం 100 శాతం మహిళలను 6 నెలల్లోగా సభ్యులుగా చేర్పించాలని చెప్పారు. సంఘ మహిళల్లో ఎంటర్ ప్రెన్యూర్ షిప్ స్కిల్ లను పెంపొందించాలన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాల(ఎస్ హెచ్ జీ) ద్వారా ఏర్పాటు చేసే సౌర విద్యుత్తు ప్లాంట్ల టెండర్లను త్వరలో ప్రభుత్వం ఖరారు చేయనున్న నేపథ్యంలోమెప్మా స్వయం సహాయక సంఘాల ద్వారా పట్టణాల పరిధిలోని ఖాళీ స్థలాలు, రిజర్వాయర్ లు,వాటర్ ట్యాంక్ లపై సౌర విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాట్లకు ప్రతి పాదనలు సిద్ధం చేయాలన్నారు.రాష్ట్ర జనాభాలో 50 శాతానికి పైగా పట్టణ జనాభా ఉందన్నారు. త్వరలోనే దేశంలోనే అత్యధిక అర్బన్ ఏరియా ఉన్న మొదటి రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది న్నారు రాష్ట్ర జీ ఎస్ డి పి కి 70 శాతం ఆదాయం అర్బన్ ఏరియా నుంచే వస్తుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నేతృత్వంలో ఉన్న పురపాలక శాఖ కు క్షేత్ర స్థాయిలో మంచి పేరు తెచ్చేలా అధికారులు కృషి చేయాలన్నారు.క్షేత్ర స్థాయిలో శాఖను మరింత పటిష్టం చేసేందుకుప్రభుత్వం వచ్చే 6 నెలల్లో 48 మున్సిపల్ కమిషనర్ లు, 300 టౌన్ ప్లానింగ్ అధికారులను నియమించనుందిన్నారు భువన సర్వే ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్సు, నీటి పన్ను వసూలు ఆశించిన మేర లేదన్నారు. క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం తో పాటు ఎల్ఆర్ఎస్ , రెవెన్యూ మేళాలు, ప్రత్యేక డ్రైవ్ లునిర్వహిస్తూ మార్చి నెలాఖరులోగా వందశాతం లక్ష్యాలను సాధించాలన్నారు.పురపాలక శాఖ కమిషనర్ డాక్టర్ టి కే శ్రీదేవి మాట్లాడుతూపురపాలిక పన్నుల వసూళ్ల కు కమిషనర్ లు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ముఖ్య కార్యదర్శి, కమిషనర్ పురపాలక శాఖ వాల్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు.ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోటగుళ్లలో ముక్కోటి ఏకాదశి ప్రత్యేక పూజలు


గణపురం రూరల్ జనవరి 09 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ తెలిపింది. ఉదయం గణపతి నందీశ్వరుని పూజ అనంతరం స్వామివారికి ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆధ్వర్యంలో రుద్రాభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించునున్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే పూజా కార్యక్రమాలు శుక్రవారం కూడా కొనసాగుతాయని పరిరక్షణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.

## జస్టిస్ మౌషుమి భట్టాచార్యకు న్యాయవాద సంఘాల వినతి పత్రం

వరంగల్ లీగల్: జనవరి 9: మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ ,హనుమకొండ జిల్లాల పోర్టు పోలియో న్యాయమూర్తి జస్టిస్ మౌషుమి భట్టాచార్యకు వరంగల్ ,హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాలు గురువారం హైదరాబాదులో వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ క్రమంలో కేసుల సత్వర పరిష్కారంలో భాగంగా వరంగల్ జిల్లాకు అదనపు సీనియర్ సివిల్ కోర్టును కేటాయించాలని, ప్రత్యేక ఫ్యామిలీ కోర్టును ఏర్పాటు చేయాలని, ఇటీవల ఖాళీ ఏర్పడిన నాల్గవ అదనపు మెజిస్ట్రేట్ కోర్టుకు న్యాయమూర్తిని నియమించాలని, ప్రస్తుతం హనుమకొండ జిల్లా కోర్టు సముదాయంలో ఉన్న వరంగల్ జిల్లా కోర్టుకు వరంగల్ నగరంలో కోర్టు భవన నిర్మాణం కొరకు స్థలాన్ని కేటాయించాలని, వరంగల్ జిల్లా న్యాయవాద సంఘం ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. అలాగే హనుమకొండ జిల్లాకు ఇటీవల మంజూరైన ప్రత్యేక పోక్సో కోర్టు కార్యకలాపాలు వెంటనే ప్రారంభించాలని, ప్రస్తుతం ఉన్న జూనియర్ సివిల్ కోర్టుల అదనపు భారాన్ని తగ్గించే క్రమంలో మరో రెండు అదనపు జూనియర్ సివిల్ కోర్టులను మంజూరు చేయాలని, ప్రస్తుతం హనుమకొండ జిల్లా కోర్టు సముదాయంలో ఉన్నటువంటి పాత, కొత్త భవనాలను వరంగల్ జిల్లా కోర్టు భవనంతో అనుసంధానం చేస్తూ స్కై వాక్ వంతెనను ఏర్పాటు చేయాలని, కక్షిదారుల సౌలభ్యం కొరకు కోర్టు ప్రాంగణంలో సులబ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయాలని హనుమకొండ జిల్లా న్యాయవాద సంఘం తమ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ క్రమంలో న్యాయమూర్తి సానుకూలంగా స్పందించారని ఇరు జిల్లాల న్యాయవాద సంఘాల బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల అధ్యక్ష ,కార్యదర్శులు తీగల జీవన్ గౌడ్, మాతంగి రమేష్ బాబు, ముధసిర్ అహ్మద్ ఖయ్యూమి, లాడే రమేష్, మాజీ బార్ కౌన్సిల్ సభ్యులు, సీనియర్ న్యాయవాది ఎం సహోదర రెడ్డి తదితరులున్యాయమూర్తిని కలిసిన వారిలో ఉన్నారు.

## స్వామి వివేకానంద ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

### ఇంగిలి వీరేష్ రావు



పరకాల జనవరి9 మేజర్ న్యూస్(సూర్య): పరకాల సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులకు వివేకానంద జీవిత చరిత్ర మీద వ్యాసరచన పోటీలుపరకాల ,జనవరి 09 మేజర్ న్యూస్ సూర్య: స్వామి వివేకానంద ని విద్యార్థులు, యువత ఆదర్శంగా తీసుకోవాలని పరకాల సిటిజన్ ఫోరం మెంబర్ వీరేష్ రావు అన్నారు గురువారం పరకాల సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు యువత స్వామి వివేకానంద ని ఆదర్శంగా తీసుకోవాలని,చదువుతో పాటుగా పలు రంగాలలో కూడా విద్యార్థులు నైపుణ్యం పొందాలని అన్నారు. జీవితంలో ఏదైనా ధైర్యంతో ఎదుర్కోవాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## డాక్టర్ రమేష్ నాయక్ ను సన్మానించిన ఎమ్మెల్యే

గీసుగొండ(సంగెం) జనవరి 09 మేజర్ న్యూస్: మండలంలోని ఎలుగుర్ స్టేషన్ పరిధి రామచంద్రు నాయక్ తండా కు చెందిన గుగులోతు రమేష్ నాయక్ కే.యూ నుండి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర 1945 -51 అంశంలో డాక్టరేట్ పొందిన సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి రమేష్ నాయక్ ను సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తండాలోని పేద కుటుంబంలో జన్మించిన రమేష్ నాయక్ కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి చరిత్ర విభాగంలో పి.యెచ్.డి పట్టా అందుకోవడం అభినందనీయం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత రమేష్ నాయక్ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదువుకొని సామాజికంగా ఆర్థికంగా బలోపేతం కావాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సూచించారు.అనంతరం రమేష్ నాయక్ కు శుభాకాంక్షలు తెలిపారు.చదువులో వెనుకబడిన విద్యార్థులకు ఉన్నత చదువులకై సూచనలు సలహాలు అందించాలని రమేష్ నాయక్ కు ఎమ్మెల్యే సూచించారు.యువత చదువుతోపాటు సామాజిక, రాజకీయ అంశాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో సంగెం మండలం నాయకులు, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## కాటారం బీజేపీ అధ్యక్షుడు గా పాగె రంజిత్ కుమార్



కాటారం, జనవరి 09, మేజర్ సూర్య న్యూస్: భారతీయ జనతా పార్టీ కాటారం మండల అధ్యక్షులుగా పాగె రంజిత్ కుమార్ ను ఎన్నిక అయినట్టు బీజేపీ పెద్దపల్లి సంస్థగత ఎన్నికల అధికారి భూమయ్య, బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి తెలిపారు. మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పాగె రంజిత్ విద్యార్థి దశనుండి ఏబీవీపీ నాయకుని గా జిల్లా,రాష్ట్ర స్థాయి లో అనేక భాద్యతలు నిర్వహించి, భూపా లపల్లి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు చేపట్టారు.. ఈ సందర్బంగా నూతనంగా ఎన్నిక అయిన పాగె రంజిత్ కుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, ఎన్నికల అధికారి భూమయ్య కు పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాసు, సీనియర్ నాయకులకు, బూత్ అధ్యక్షులకు కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు. మండలం లోని ప్రజా సమస్య లపై పోరాటం చేస్తాను అని అన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ



రాయపర్తి, జనవరి 9(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు,తెలంగాణ ఉద్యమ కారులు కర్ర రవీందర్ రెడ్డి గారి తల్లి కర్ర అమృతమ్మ, వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు షేక్ నానాసాహెబ్, ఏకే తండాకు చెందిన బిఆర్ఎస్ నాయకులు మూడు చక్రు అనారోగ్యాలతో మరణించగా గురువారం మృతుల కుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్,బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞాతం వీడి కుటుంబంతో కలిసి బతకండి

### సోమయ్య కుటుంబానికి అండగా ఉంటాం

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె

### అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు కుటుంబానికి ఎస్పీ పరామర్శ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 09 మేజర్ న్యూస్: అజ్ఞాతం వీడి కుటుంబంతో కలిసి బతకండని సోమయ్య కుటుంబానికి అండగా ఉంటామని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె అన్నారు.గత 30 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు నేత మచ్చ సోమయ్య అలియాస్ సమ్మయ్య కుటుంబాన్ని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే గురువారం పరామర్శించారు. భూపాలపల్లి మండలం పంబాపూర్ గ్రామానికి చెందిన అజ్ఞాత మావోయిస్టు, మచ్చ సోమయ్య, ఇంటికి వెళ్లి ఆయన భార్య సుగుణమ్మకు దుప్పట్లు, మెడికల్ కిట్, నిత్యవసర వస్తువుల సరుకులను ఎస్పి అందజేసి, అజ్ఞాత మావోయిస్టు కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి, వారి జీవనోపాధి, కుటుంబ పరిస్థితి, కుటుంబ నేపథ్యం, పిల్లల పరిస్థితి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సోమయ్య కుటుంబ సభ్యులకు ఏలాంటి సమస్యలు ఎదురైన అవసరమైన వైద్య చికిత్సలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. మచ్చ సోమయ్య అలియాస్ సమ్మయ్య అడవి వీడి జనంలోకి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ పోలీసుల నిఘా పటిష్ఠంగా ఉందని, ఇప్పటికే తెలంగాణకు చెందిన అనేక మంది మావోయిస్టులు ఎన్ కౌంటర్ లలో హతమయ్యారని అన్నారు. అజ్ఞాత జీవితం గడుపుతున్న మావోయిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నార నిసోమయ్య ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిస్తే, ఆయనపై ఉన్న రివార్డ్, ప్రభుత్వం నుంచి అనేక ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని ఎస్పి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి బోనాల కిషన్, భూపాలపల్లి డిఎస్పి ఏ. సంపత్ రావు, సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, ఎస్సులు సుధాకర్, రమేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# ఆదరిస్తే బాధ్యతగా పని చేసి చూపిస్తా

### బీసీ,జనరల్ ఏదైన సర్పంచ్ అభ్యర్థి బరిలో పోటిచేస్తా

### వీరగారి మల్లేశం

### పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సహకారం అందిస్తా



నెల్లికుదురు జనవరి 9 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్యేబానోతు శంకర్ నాయక్ ఆశీస్సులతోరాబోయే స్థానిక ఎన్ని కలలో సర్పంచ్ అభ్యర్థిపోటీలో నిలుస్తానని తొర్రూరు మాజీ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ వీరగాని మల్లేశం గౌడ్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పనుల పైనిరంతరం కృషి చేస్తానని 2001తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించితెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఎంతగానో కృషి చేశారని అన్నారు. గ్రామంలోని నాయకులను కార్యకర్తలనుగ్రామ పెద్దలను కలిసి చర్చించడంతో ప్రతి ఒక్కరూ సానుకూలంగా స్పందించి తనకు సహకరిస్తామని తెలిపారని అన్నారు.గ్రామ అభివృద్ధికి సంబంధించిన పని చిన్నదైనా పెద్దదైనతప్పకుండా నెరవేరాల కృషి చేస్తాననిఅన్నారు. గ్రామప్రజలుసర్పంచ్




గాఅవకాశం కల్పిస్తే నిరంతరం వారికి కృషి చేస్తూ ఉంటానని,ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలాబాధ్యత తీసుకుంటానని, గ్రామంలోని ప్రతి ఇంటి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరిస్తానని,పార్టీలకు అతీతంగా నిత్యం గ్రామ సమస్యలపైఅందర్నీ కలుపుకొని పనిచేస్తానని, అనుభవంకలిగినమాజీ పాలక వర్గాన్ని గౌరవిస్తూ పనులు చేపడతాననిఅన్నారు. రిజర్వేషన్ బీసీ,జనరల్ ఏదైనాపరవాలేదని,మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాలోతు కవిత,ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావులప్రోత్సాహంతోపోటీ చేసి తీరుతానని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ ఆదరించాలని కోరారు.

# సీఎం కప్ లో కాటారం ట్రైబల్ స్కూల్ విద్యార్థులకు గోల్డ్ మెడల్

కాటారం, జనవరి 09, మేజర్ సూర్య న్యూస్: సీఎం కప్ లో కాటారం ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం విద్యార్థులు గోల్ మెడల్స్ సాధించారు. గత నెలలో నిర్వహించిన పోటీల్లో భూపాలపల్లి జిల్లా తరుపున కోకో, కబడ్డీ, వాలీబాల్ హ్యాండ్, బాల్ క్రీడలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహించారు. అలాగే వాలీబాల్, హ్యాండ్ బాల్ క్రీడలలో మొదటి స్థానంలో నిలిచి గోల్ మెడల్ సాధించి లక్ష రూపాయలు నగతు ను అందుకున్నారు. అందులో కాటారం ట్రైబల్ గురుకులం క్రీడాకారులు ఉండడం చాలా సంతోషకరమైన విషయమని కళాశాల ప్రిన్సిపాల్ బి లాలు, వైస్ ప్రిన్సిపల్ హెచ్ రాజేందర్ జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి తెలిపారు. గోల్ మెడల్ పథకం ఎంపిక పట్ల కళాశాల పిడి మహేందర్, పిటి శ్రీనివాస్ ,కోచ్ వెంకటేష్,కళాశాల ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు





## టిజిఓ క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 09 మేజర్ న్యూస్:టిజిఓ క్యాలెండర్ ను గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐ డి ఓ సి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టిజిఓ క్యాలెండర్ రూపకల్పన చేయడం పట్ల అభినందించారు. ఉద్యోగులు ప్రజల మధ్య సమన్వయాన్ని పెంచే దిశగా సహాయపడుతుందనిఅభిప్రాయపడ్డారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, టీజీవో అధ్యక్షులు శైలజ, ప్రధాన కార్యదర్శి అవినాష్, విజయ భాస్కర్, సంధాని, డా మధుసూదన్, సిద్ధార్థ, వాలియా నాయక్, రాములు, శ్రీనాధ్, చిన్నయ్యగోపాల కృష్ణ మూర్తి, ఖాజా మొహినుద్దీన్, శ్రీనివాస్, నాగరాజు తదితర అసోసియేషన్ భాద్యులు పాల్గొన్నారు.

## టిఆర్ఈఎస్ఏ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్ ప్రావిణ్య



హన్మకొండ ప్రతినిధి, జనవరి 09, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ (టిఆర్ఈఎస్ఏ) డైరీ, క్యాలెండర్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆవిష్కరిం చారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పి ప్రావిణ్య రెవెన్యూ గెజిటెడ్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఇట్టి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీఓ రమేష్ రాథోడ్, రెవెన్యూ ఉద్యోగులు, టిఆర్ఈఎస్ఏ రాష్ట్ర సహా అధ్యక్షులు అయినా ఎండి రియాజుద్ధిన్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ భావ్ సింగ్, వరంగల్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు, ఎవి భాస్కర్, జి. రాజ్ కుమార్ కార్యదర్శి ఇర్ఫాన్, ములుగు జిల్లా అధ్యక్షులు ఎం రాజ్ ప్రకాష్ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జన్ను శ్యామ్ కుమార్, ఇతర కార్యవర్గ సభ్యులు కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి గౌరి శంకర్, తహశీల్దార్లు శైలజా, సూర్య నారాయణ, ఎవిఎన్వి ప్రసాద్, సదానందం, జగత్ సింగ్, జ్యోతి వరలక్ష్మి, సత్యనారాయణ, ప్రవీణ్, రామ క్రిష్ణ, రెవెన్యూ ఉద్యోగులు మురళి, స్వాతి, విజయ , రాజేష్, ఇతర రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జ్యోతి దర్శనానికి తరలిన అయ్యప్ప స్వాములు



వర్ధన్నపేట,09జనవరి(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని రామాలయంలో వర్ధన్నపేట మండలం వివిధ గ్రామాల ,పట్టణ కేంద్రానికి చెందిన అయ్యప్ప స్వాములు దాదాపు 40 మంది మండల దీక్షలు ముగించుకొని గురువారం గురుస్వాములు వెంకట్ రెడ్డి,గడ్డం సంతోష్ స్వాముల ఆధ్వర్యంలో ఇరుముడులను కట్టుకొని శబరిమల యాత్రకు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎలెందర్ రెడ్డి,తుమ్మల శ్రీధర్,తుమ్మల యాకయ్య,కుమారస్వామి సలేందర్ రెడ్డి, సమ్మయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొండపర్తిని మోడల్ గ్రామంగా

# తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాట్లు



### గవర్నర్ దత్తత గ్రామం కొండపర్తి లో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన

### జిల్లా కలెక్టర్ దివాకర్ టి. ఎస్

తాడ్వాయి జనవరి 09మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్ర గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తి గ్రామంను మోడల్ గ్రామం గా తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. గురువారం తాడ్వాయి మండలంలోని కొండపర్తి గ్రామంలో అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. గ్రామ సభ ఏర్పాటుచేసి ప్రజలకు కావలసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరంలో రాష్ట్ర గవర్నర్ ములుగు జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క








జిల్లాలోని ఒక గ్రామంను దత్తత తీసుకోవాలని కోరగా సానుకూలంగా స్పందించి గవర్నర్ కొండపర్తి గ్రామంను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించరని గవర్నర్ ఈ గ్రామాన్ని దత్తత తీసుకోవడం చాలా అదృష్టంమని అన్నారు. గ్రామంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో సోలార్ ఆర్గనైజింగ్ సిస్టం ద్వారా మసాలా మేకింగ్, టైలరింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. స్కూల్, అంగన్వాడి భవనాలకు కాంపౌండ్ వాల్, టాయిలెట్స్ , వాటర్ సప్లై ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తరగతి గదులలో డ్యూయల్ డేస్ డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటుకు, డ్రైనేజ్ నిర్మించుటకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడని త్వరలో ఒక్కొక్క కుటుంబానికి 5 లక్షలు మంజూరు అవుతాయని, ఇండ్లు నిర్మించుకోవడానికి గ్రామ ప్రజలు అందరు కలిసి ఒక ప్రణాళిక రూపొందించు కావాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, ఎలక్ట్రిసిటీ డిఈ నాగేశ్వరరావు,మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖ అధికారులు, తహసిల్దార్, ఎంపీడీవో ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



హన్మకొండ ప్రతినిధి, జనవరి 09, మేజర్ న్యూస్ సూర్య:హనుమకొండ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా అభివృద్ధిలో అన్ని ప్రభుత్వ పథకాలను సమర్ధ వంతంగా అమలు చేయడంలో గెజిటెడ్ అధికారులు కీలకపాత్ర పోషిస్తారని, గెజిటెడ్ అధికారులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తానని, గెజిటెడ్ అధికారుల సంఘ భవన నిర్మాణం కోసం కావలసిన స్థలాన్ని కేటాయించేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు , జిల్లా అధ్యక్షులు దాసరి మురళీధర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, కోశాధికారి పెరుమాండ్ల రాజేష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోల రాజేష్, శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, మాధవరెడ్డి, పెద్ది ఆంజనేయులు, శ్రీనివాసరావు, సంతోష్, సతీష్ రెడ్డి, శేషగిరి, యాజ్దాని, విక్రమ్, వినయ్, సాయిరాజ్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల బలోపేతంతో

# ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు



### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 9,మేజర్ న్యూస్ (సూర్య ): సహకార సంఘాల బలోపేతం తో ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చునని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి సహకార అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సహకార సంఘాల బలోపేతం ద్వారా ఆర్థిక పరిపుష్టి సాధించవచ్చని, ప్రభుత్వం సహకార సంఘాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ మల్టీ పర్పస్ కోపరేటివ్ సొసైటీ ల ద్వారా క్షేత్రస్థాయిలో వ్యవసాయం, పాడి పరిశ్రమ, మధ్య పరిశ్రమ, గీతా పరిశ్రమ, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, జన్ ఔషధం వేరు హౌస్, పాల శీతల కేంద్రాలు, బీసీ కార్పొరేషన్ ఇతర కార్పొరేషన్ల, సొసైటీల ద్వారా జరిగే పథకాల అమలు తోపాటు మరింత వ్యాపార అభివృద్ధి కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తూ సంఘాలను చైతన్య పరుస్తుందని అన్నారు.జిల్లాలో కామన్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించి సేవలను అందిస్తున్నట్లు తెలిపారు.సహకార సంఘాల అభివృద్ధి కోసం జాయింట్ వర్కింగ్ కమిటీ వేసి సంబంధిత అధికారులను సభ్యులుగా చేర్చి పూర్తిస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు వారి ఆధ్వర్యంలో నిర్వహించే సొసైటీలు కార్యక్రమాలను విస్తృతపరిచి సంఘాలను బలోపేతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో



అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు)లెనిన్ వత్సల్ టోప్పో,(రెవెన్యూ) కే.వీరబ్రహ్మాచారి,డిసిడిసి కన్వీనర్, డిసిఓఎన్. వెంకటేశ్వర్లు, డిఏఓ విజయనిర్మల, జడ్పీ సీఈవో పురుషోత్తం, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఎక్సైజ్ శాఖ అధికారి కిరణ్, డిసిబిబి రజిత, విజయ డైరీ ప్రతినిధి,తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు

## త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్


హనుమకొండ ప్రతినిధి, జనవరి 09, మేజర్ న్యూస్ సూర్య:అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల్లో వివిధ అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల్లో పలు అభివృద్ధి పనులు, వాటి పురోగతి, తదితర వివరాలను సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఎల్కుతుర్తి జంక్షన్ లో రెండువైపులా లెవెలింగ్ త్వరగా పూర్తి పూర్తిచేయాలని అన్నారు. వంగరలోని పీవీ విజ్ఞాన కేంద్రం లోని పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు .ఆర్ అండ్ బి పను లు అన్ని ప్రారంభమయ్యాయని అధికారులు కలెక్టర్ వివరించారు. పంచాయతీ రాజ్ శాఖ వారి పనులు ఏమైనా మిగిలి ఉంటే వాటిని కూడా త్వరగా పూర్తి చేయాలని,పాఠశాల ల ఆధునీకరణలో లో భాగంగా చేపట్టిన పనులు అన్నీ కూడా పూర్తి చేయాలని అధికారుల ను ఆదేశించారు. నియోజకవర్గంలో ఏ శాఖలోనైనా పనులు మిగిలి ఉంటే వాటిని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, టీజీఈడబ్ల్యూఐడీసీ డీఈ రవీందర్, కుడా ఈఈ భీం రావు, తహసీల్దార్లు ప్రవీణ్ కుమార్, జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షల్లో జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలి

### -జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలి

### -జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 9, మేజర్ న్యూస్(సూర్య ): పదవ తరగతి పరీక్షల్లో జిల్లాను మొదటి స్థానం లో ఉంచాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి, సంబధిత అధికారులతో కలిసి విద్యా శాఖ, రోడ్డు భద్రత జాతీయ మాసోత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనీ అన్ని పాఠశా లలు వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు ప్రతి సబ్జెక్టులో అర్థమయ్యే రీతిలో అత్యుత్తమ బోధనలు అందించి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.అందుకు అనుగుణంగా జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారులు విద్యార్థుల యొక్క నైపుణ్యతలను వెలికి తీసి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలలో ప్రత్యేక కార్యక్ర మాలు నిర్వహించాలని సూచించారు .ర్యాలీలు కరపత్రల, సాంస్కృతిక కార్య క్రమాలు వ్యాసరచనలు, అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని ప్రచారం నిర్వహిస్తూ, సామాజిక మాధ్యమాలు రేడియో లోకల్ చానల్స్ ద్వారా, ఆటో లారీ బస్ ఆర్టీసీ డ్రైవర్స్ లకు ప్రత్యేక శిక్షణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు, బయ్యారం మండలం నామాలపాడు వద్ద అతి ప్రమాదకరంగా ఉన్న ప్రదేశంలో బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతినిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ లైసెన్స్ తదితర వాహనాల తనిఖీలు నిర్వహించాలన్నారు.మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు.పోలీస్ ,రవాణా శాఖ, ఆర్ అండ్ బి, వైద్య ఆరోగ్యశాఖ సంబంధిత అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ .రవీందర్ రెడ్డి, డీఎస్పీ తిరుపతిరావు, ఆర్టీవో జైపాల్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, అన్ని వసతి గృహాల హెచ్ డబ్ల్యు ఓ లు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్స్, మండల విద్యాశాఖ అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ క్రీడలను కాపాడుకోవాలి



అంతర్జాతీయ స్థాయిలో ఖోఖో పోటీలు నిర్వహించడం అభినందనీయం

క్రీడలపై సీఎం ప్రత్యేక దృష్టి..త్వరలో క్రీడా యూనివర్సిటి ఏర్పాటు

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

ఉమ్మడి 10 జిల్లాల నుండి హాజరైన 300 మంది క్రీడాకారులు

గీసుగొండలో అట్టహాసంగా ప్రారంభమైన

రాష్ట్రస్థాయి సీనియర్స్ ఖోఖో పోటీలు






గీసుగొండ జనవరి 9 మేజర్ న్యూస్ (సూర్య): సాంప్రదాయ క్రీడలైన ఖో ఖో, కబడ్డీ లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో తెలంగాణ 57వ ఖోఖో సీనియర్ ఛాంపియనషిప్ పోటీలు తెలంగాణ ఖోఖో అసోసియేషన్ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి అధ్యక్షతన ఘనంగా ఏర్పాటు చేశారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి,క్రీడలకు సంబంధించిన పతాకాన్ని ఎగురవేసి పోటీలు ప్రారంభించారు. అంతకుముందు క్రీడాకారులు మార్చ్ఫాస్ట్ తో అతిథులకు గౌరవవందనం చేశారు.పోటీల ప్రారంభం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇంటర్నేషనల్ లెవెల్ లో రాష్ట్రస్థాయి ఖో ఖో క్రీడలను ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని, క్రీడారంగంలో యువత ప్రతిభ కనబరచాలని అన్నారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. భారత సంప్రదాయ క్రీడలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందని,ఈ క్రీడలను భవిష్యత్ తరాలకు అందించాలన్నారు.క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం తో పాటు మానసిక వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తూ ప్రతిభావంతులైన క్రీడాకారులను తయారుచేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు.క్రీడలకు సంబంధించి త్వరలో యూనివర్సిటీ ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నట్లు ఆయన అన్నారు.పెండింగ్ లో ఉన్న క్రీడా బిల్లులు ఇప్పించుటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సహకరిస్తానని అన్నారు.క్రీడల్లో గెలుపు,ఓటములు సహజమని ఓటమి చెందిన క్రీడాకారులు నిరుత్సాహానికి గురికాకుండా పట్టుదలతో శ్రమించాలని అన్నారు.క్రీడా పోటీలకు సహకరించిన జంగా రాఘవరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు,ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి స్వప్న దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి,వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్,అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,ఒలంపిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కైలాస్ యాదవ్,ఖోఖో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్యాంప్రసాద్,హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్,డివైఎస్వోలు సత్య దేవి,అశోక్ కుమార్,గీసుకొండ తహసిల్దార్ ఎండి రియాజుద్దీన్,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు పట్టాభి,వీరగోని రాజ్ కుమార్,టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోట రాంబాబు, పి.ఈ.టీ లు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గీసుగొండలో జిమ్ ఏర్పాటు చేస్తా - కుడా చైర్మెన్ ఇనగాల

మండల కేంద్రంలోని పాఠశాల ఆవరణలో యువత ,క్రీడాకారుల కోసం సొంతంగా రూ.7లక్షలతో జిమ్ ఏర్పాటు చేస్తానని వరంగల్ కూడా చైర్మెన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి తెలిపారు. క్రీడలు,క్రీడాకారుల కోసం తన వంతు సాయం అందిస్తాననని ఇనగాల పేర్కొన్నారు.

### బిందు సాగర్ - క్రీడాకారుడు(మెదక్ జిల్లా)



గీసుగొండలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని,నిర్వాహకులు ఇంటర్ నేషనల్ లెవల్ లో మ్యాట్ ఏర్పాటు చేశారని అన్నారు. క్రీడాకారులకు అన్ని వసతులు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.








## ఐ మ్యాక్స్ లైట్లను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



తరిగొప్పుల డిసెంబర్ 9 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని తరిగొప్పుల కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వగలబోయిన యాదగిరి అన్నారు మండలంలోని బొంతగట్టు నాగారం లో గురువారం రోజున ఐమాక్స్ లైట్లు ప్రారంభించారు వారు మాట్లాడుతూ తెరాస ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోనే అన్ని గ్రామాలు అభివృద్ధి సాధ్యమైతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఏదురురి నరసింహులు నామ్ శ్రీనివాస్ నాం బాలయ్య బైరి శ్రీనివాస్ వెంకన్న మల్లయ్య రవికుమార్ ఎల్లయ్య యాదగిరి నవీన్ లక్ష్మి సుమలత మంజుల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ లో ఫార్మసిస్ట్ ల పాత్ర కీలకం

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సాంబశివరావు

వరంగల్ ప్రతినిధి జనవరి9 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ హనుమకొండ మరియు వరంగల్ జిల్లా కమిటీల నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు వంగ సుధాకర్ రెడ్డి, సి. హెచ్ ప్రేమసాగర్ గారల అధ్యక్షన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా బి. సాంబశివరావు, డా.ఎ. అప్పయ్య గారలు హాజరై ఫార్మసిస్ట్స్ నూతన సంహోత్సర క్యాలెండరు ను ఆవిష్కరించినారు.ఈ సందర్భంగా డా. బి సాంబ శివరావు, డా. అప్పయ్య మాట్లాడుచూ వైద్య ఆరోగ్య శాఖ లో ఫార్మసిస్ట్స్ పాత్ర చాలా కీలకమైనదని, త్వరలోనే ఫార్మసిస్ట్స్ కు మంచి శుభ పరిణామాలు రాబోవు చున్నావని, ఫార్మసిస్ట్ లు పేషంట్స్ కి డాక్టర్స్ కి మధ్య వారధి లాంటి వారని కొనియా డినారు. ఈ సమావేశంలో డిప్యూటీ డెమో ఈదురు అనిల్ కుమార్,స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు, డి.పి.హెచ్.యన్. ఓ జ్ఞాన సుందరి, హనుమకొండ వరంగల్ జిల్లాల అధ్యక్ష, కార్య దర్శుల వంగ సుధాకర్ రెడ్డి, ప్రేమ్ సాగర్,యం అవినాష్, జీ.సతీష్,పార్మసిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి మండల కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ఏర్పాటు చేయాలి

## అమ్మ ఆదర్శ పాఠశాలల పెండింగ్ పనులను సత్వరమే పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, జనవరి 09, మేజర్ న్యూస్ సూర్య: ప్రతి మండల కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీలను ఏర్పాటు చేయాలని అమ్మ ఆదర్శ పాఠశాలల పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఇందిరా మహిళా శక్తి, స్వచ్ఛ భారత్ మిషన్, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, వసతి గృహాలు, వరదలకు కొట్టుకుపోయిన పెండింగ్ పనులు, తదితర అంశాలపై అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంఈఓలు, ఎంపీఓలు, ఈఈలు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల కింద 309 పాఠశాలలను గుర్తించగా వాటిలో 220 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయని, మిగిలిన పాఠశాలల్లో గల పెండింగ్ పనులను వేగవంతం చేసి, సత్వరమే పూర్తిచేసి, పనుల్లో పురోగతి సాధించాలని ఆదేశించారు. అలాగే పనులకు సంబంధించిన యుటిలైజేషన్ సర్టిఫికేట్ పొందాలని, బిల్లుల చెల్లింపు నివేదికను సమర్పించాలని స్పష్టం చేశారు. వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేయాలని, వసతి గృహాలు, అంగన్వాడీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గల మౌలిక సదుపాయాల కల్పనకు, పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని పేర్కొన్నారు. చెత్తచెదారాన్ని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. దోమల బెడద లేకుండా విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతిరోజూ ఫాగింగ్ చేయాలని, పంచాయతీ కార్యదర్శులతో ఎంఈఓలు సమావేశాలు నిర్వహించి, సమీక్షించి, దిశానిర్దేశం చేయాలని సూచించారు.వరదల పెండింగ్ పనులను వేగవంతం చేయాలని, వరదల కారణంగా కొట్టుకుపోయిన సీసీ రోడ్లు, లైటింగ్ పెండింగ్ పనులను వేగవంతం చేసి, వెంటనే పూర్తిచేయాలని అందుకు సంబంధించిన బిల్లుల రికార్డులను అందించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. స్వచ్ఛ భారత్ మిషన్ పెండింగ్ పనులను సత్వరమే పూర్తిచేయాలని, స్వచ్ఛ భారత్ మిషన్ కింద టాయిలెట్ ల నిర్మాణానికి యాప్ లో పూర్తి వివరాలతో చిత్రాలను నమోదు చేయాలని, పెండింగ్ టాయిలెట్ ల నిర్మాణాల ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ పెండింగ్ పనులను సత్వరమే పూర్తిచేయాలని ఎంపిడిఓలను ఆదేశించారు. ఇంటి, నల్లా, వాణిజ్య పన్నులను వంద శాతం సేకరించాలని, ఇంటి, నల్లా, వాణిజ్య పన్నులను సమయానుగుణంగా వంద శాతం సేకరించాలని, పన్నుల సేకరణలో వేగం పెంచాలని, అలాగే వాణిజ్య, వాణిజ్యేతరల వారీగా ట్రాకింగ్ షీట్ సరైన విధంగా నిర్వహించాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శుల అటెండెన్స్ ను పర్యవేక్షిస్తూ, నివేదికను తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. ప్రతి మండల కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఏర్పాటు చేయాలని, ఇందిరా మహిళా శక్తి పథకం కింద బ్యాంక్ లింకేజ్ 81 శాతంగా ఉందని, రాష్ట్రంలో 5వ స్థానంలో ఉందని, అలాగే స్త్రీ నిధి కింద రికవరీలో 67 శాతంగా ఉందని, రాష్ట్రంలో 17వ స్థానంలో ఉందన్నారు. రికవరీలో 120 శాతం కంటే ఎక్కువగా నిర్దేశిత లక్ష్యాల వారీగా ప్రగతి సాధించాలని ఏపీఎంలను ఆదేశించారు. ఈ పథకం అమలును మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలని, అందుకు తగ్గట్లుగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, జనవరి 26లోపు ప్రతి మండలంలోని అన్ని ఎంపిడిఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో పాడి, పశు, కోళ్ల పెంపకం వంటి గ్రౌండింగ్ ను వంద శాతం పూర్తిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రతి మండలంలో బ్రిక్ తయారీ యూనిట్ ల ఏర్పాటుకు సంబంధిత అధికారుల శిక్షణకు పంపించాలని, నీటి సంరక్షణలో భాగంగా జాతీయ నీటి పురస్కారాల నామినేషన్ లకు ఉత్తమ గ్రామ పంచాయతీల వారీగా స్పష్టమైన మంచి చిత్రాలను పంపించాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో జెడ్పీ సీఈవో మాధురీ షా, డీఆర్డీఏ వసంత, డీఈఓ రమేష్, డీపీఓ స్వరూప, సీపీఓ పాపయ్య, ఎస్బీఎం కో-ఆర్డినేటర్ కరుణాకర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, డీఈఈలు, ఏఈఈలు, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి



జనగామ అర్బన్, జనవరి 09 ,మేజర్ న్యూస్ సూర్య: పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి ఆర్ అండ్ ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, ఆర్ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి జిల్లాకు సంబంధించిన భూసేకరణలో భాగంగా ఆర్ఆర్ (రీహాబిలిటేషన్ రీసెటిల్మెంట్) అథారిటీ కింద పెండింగ్ పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలోని చర్లతండా, సత్యనారాయణ పురం గ్రామాల్లో ఆర్ఆర్ సెంటర్ కింద పెండింగ్ లో ఉన్న భూముల చదును పనులను వేగవంతం చేసి, వారంలోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గ పరిధిలోని దేశాయ్ తండా గ్రామంలో కూలీలకు పెండింగ్ లో గల 50 శాతం బిల్లుల టోకెన్ నంబర్ తో వెంటనే నివేదికను సమర్పించాలని ఆర్డీఓకు సూచించారు. భూసేకరణలో భాగంగా ఆర్ అండ్ ఆర్ కింద గల భూముల ఆమోదానికి సత్వరమే ప్రతిపాదనలు పంపించాలని, సంబంధిత హక్కు పత్రాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని, సీసీ రోడ్స్, తాగు నీరు, తదితర మౌలిక వసతుల కల్పనకు భూసేకరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు చేసి, టెండర్ లకు పిలవాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్న, యూనిట్ 1, 2 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఏడీ సర్వే అండ్ లాండ్స్ మన్యంకొండ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, నీటి పారుదల శాఖ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి




### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### వాహనం నడిపేటప్పుడు డ్రైవర్ల ఆజాగ్రత్తతో ప్రమాదాలు

వరంగల్ ప్రతినిధి జనవరి9 మేజర్ న్యూస్(సూర్య): రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని రోడ్డు భద్రతా మాసోత్సవాల కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.జిల్లా కలెక్టరేట్ లో గురువారం రోడ్డు భద్రత మసోత్సవాల కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి1 నుండి 31 వరకు రోడ్డు భద్రతా మాస ఉత్సవాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.అందుకు జిల్లాలో జనవరి 31 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాస ఉత్సవాల ఏర్పాటుకు రోడ్డు అండ్ బిల్డింగ్స్ అధికారి నిర్దేశించిన ఆయా శాఖల అధికారులు వారు చేయవలసిన విధివిధానాలనురూపొందించి యాక్షన్ ప్లాన్ తయారు చేసి కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలు, మరణాలు 75%శాతం నుండి 80%శాతం డ్రైవర్ల తప్పిదాల వల్ల సంభవిస్తాయని పేర్కొన్నారు.అతివేగం, మద్యం సేవించి వాహనాలు



నడపడం మరియు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని వాటినినియంత్రించడం వలన ప్రమాదాలను అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి రవీందర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జైపాల్ రెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి,ఆర్ అండ్ బి ఈఈ జితేందర్ రెడ్డి,సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

### అధికారుల తీరుపై ఆగ్రహం : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 09 మేజర్ న్యూస్: ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతి రాజ్, టిజియం ఎస్ఐడిసి ఇంజినీరింగ్ అధికారు లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాగిర్తి పేట, చెన్నపురం, రంగయ్యపల్లి, సుల్తాన్ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నవంబర్ 2022 సంవత్సరం లో పూర్తి చేయాల్సి ఉందని ఎందుకు పూర్తి చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేసినా ప్రజావసరాల పనుల్లో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాప్యం కారణంగా ప్రజలకు ఆరోగ్య సేవలు అందడంలో ఆటంకం కలుగుతోందని అన్నారు. తక్షణమే కాంట్రాక్టర్ ను మార్చి పనులు ప్రారంభించాలని కాంట్రాక్టురును తొలగించి, కొత్త కాంట్రాక్టర్ల ద్వారా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తాడిచర్ల, మహా ముత్తారంలో వైద్యుల నివాస గృహాలు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గోరి కొత్తపల్లి, జడలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులు ప్రారంభించాలని పీఆర్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మల్హర్ మండలం వల్లమ్ కుంటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. నీతి ఆయోగ్ నిధులతో వైద్య శాఖకు మంజూరు చేసిన పరికరాలు వినియోగంపై నివేదికలు అందచేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. పలిమేల, ఘోరి కొత్తపల్లి మండలాల్లో 108 అంబులెన్స్ లు మంజూరుకు ప్రతిపాదనలు అంద చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, పి ఆర్ ఈ వెంకటేశ్వర్లు, సిపిఒ బాబురావు, టిజిఎంఐడిసి డిఈ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హెవీ వెహికల్ డ్రైవర్లు ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలి

### హన్మకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

హనుమకొండ ప్రతినిధి, జనవరి 09, మేజర్ న్యూస్ సూర్య: హెవీ వెహికల్ నడిపే డ్రైవర్లు చాలా జాగ్రత్తగా వాహనాలను ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ నడపాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ ములుగు రోడ్డు పరిధిలోని ఆర్టీసీ శిక్షణ కళాశాలలో జిల్లా షెడ్యూల్ కులాల సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం, లైట్, హెవీ మోటర్ డ్రైవింగ్ శిక్షణ ముగింపు, ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ నుండి ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. హెవీ వెహికల్ నడపడం మామూలు విషయం కాదని, చాలా జాగ్రత్తగా నడపాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. డ్రైవింగ్ లో నైపుణ్యాలను గురించి శిక్షణలో తెలుసుకున్నారని అన్నారు. అర్బన్ ప్రాంతంలో ఉన్న జిల్లాకు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలన్నారు. శిక్షణ పొంది ధ్రువీకరణ పత్రాలు పొందిన వారు టీ ప్రైడ్ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు రాయితీ వస్తుందని,






జిల్లా స్థాయి కమిటీలో సబ్సిడీని అప్రూవ్ చేస్తుంటామన్నారు. శిక్షణ పొందిన వారు వెహికల్ లోన్ తీసుకునేందుకు కన్సిడర్ చేస్తామన్నారు. జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో వచ్చే వారంలో జాబ్ మేళాను కృషి చేస్తామన్నారు. రోడ్డు సేఫ్టీ అనేది ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ నెలలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. డ్రైవింగ్ లో శిక్షణ పొందిన అభ్యర్థులకు ధ్రువపత్రాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ జీఎం ఆనంద్, రవాణా శాఖ డీటీసీ శ్రీనివాస్, ఆర్టీసీ డైరెక్టర్ ట్రైనింగ్ సుధా పరిమళ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఆర్టీసీ ఐటిఐ ప్రిన్సిపల్ అర్పిత, ఇతర అధికారులతో పాటు శిక్షణ పొందిన డ్రైవర్లు పాల్గొన్నారు.



# ఎస్సీ ఏబిసిడి వర్గీకరణే లక్ష్యంగా పని చేయాలి

**లక్ష డప్పులు వేయి గొంతుకల కళా జాతరను విజయవంతం చేయండి**

**ఎంఆర్‌పిఎస్ ఎంఎస్‌పి జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి మాదిగ**



టేకుమట్ల జనవరి 09 మేజర్ న్యూస్ సూర్య : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కృషి ఫలితంగా వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ద్వారా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ, ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ లక్ష్యంగా ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్త కృషి చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ అంబాల చంద్రమౌళి మాదిగ పిలుపునిచ్చారు. గురువారం టేకుమట్ల మండలంలోని రాఘవపూర్, గరిమెళ్ళపల్లి వెలిశాల,పంగిడిపల్లి, ఆసిరెడ్డిపల్లి టేకుమట్ల మండల కేంద్రంలో లక్ష డబ్బులు వెయ్యి గొంతుకలు అనే పిలుపు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ ఆదేశించినందుకుగాను ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు శంకర్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డప్పు కళాకారుల కళాజాతకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ హాజరై టేకుమట్ల చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేశారు.





అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చివరి దశకు చేరిందని, ఫిబ్రవరి 7న జరిగే ఎస్సీ మాదిగ, మాదిగ ఉప కులాలకు చెందిన కవులు కళాకారులచే హైదరాబాదు మహానగరంలో మాదిగ దండోరా కళాకారుల మహా ప్రదర్శన ఉంటుందని, అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండలాల గ్రామాల ప్రజలు కృషి చేయాలని అంబాల చంద్రమౌళి మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్యే లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా నాయకులు రేణి కుంట్ల సంపత్, రామ్ రామ్ చందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కళాజాత జిల్లా నాయకులు పుల్ల ప్రతాప్ మాదిగ, కళాకారుల జిల్లా బృందం, ఎమ్మెస్ పి జిల్లా నాయకులు అంబాల అనిల్, ఎమ్మెస్ పి మండల నాయకులు పాల శంకర్, మచ్చ శ్రీకాంత్, జిల్లా సీనియర్ నాయకులు, మండల నాయకులు, డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కన్నాయిగూడెం, జనవరి 09(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు కన్నాయిగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన ముప్పనపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త తిప్పనపల్లి రామయ్య అనారోగ్య కారణాల చేత మృతి చెందగా దశదినకర్మలకు హాజరై చిత్రపటానికి పూల మాల వేసి ఓదార్చి 10వేల రూపాయల నగదును కుటంబ సభ్యులకు ఆర్థిక సహాయం కింద అందించడం జరిగింది. అనంతరం సుబ్బుల సమ్మయ్య మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా ఆపదలో ఉన్న ప్రతి యొక్క కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కావిరి చిన్నికృష్ణ, పూజారి కిషోర్, మఠం వెంకటేష్ మరియు కన్నాయిగూడెం బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు నరెడ్ల అశోక్, సింగారం గ్రామ కమిటీ అధ్యక్షులు గడ్డం నరేందర్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు మావూరి వెంకటయ్య, అంజన్ రావు, కాటంరెడ్డి, కాకుల నరేష్, బెల్ల బుచ్చయ్య, కొలిపాక లక్ష్మీనారాయణ, తొంగాలి రాంబాబు,మంచాల రామారావు, పూజారి వీరయ్య, రామారావు, లక్ష్మణ్, సందీప్, తిప్పనపల్లి మహేష్, లక్ష్మయ్య, నవీన్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అన్వర్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



గణపురం,జనవరి 09 మేజర్ న్యూస్ సూర్య: ఓసి త్రీ లో వోల్వో డ్రైవర్ గా పనిచేస్తూ ప్రమాదంలో మృతి చెందిన ఎండి అన్వర్ కుటుంబాన్ని గురువారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతదేహం వద్ద సంతాపం తెలిపి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ౝ గణపురం మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ గౌడ్ గడ్డమీద రవీందర్ గౌడ్ రావుల సురేష్ గౌడ్ రామగిరి సంపత్ మమ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# యుజిసి మార్గదర్శకాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలి

**సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు**

**గుగులోత్ సంతోష్ నాయక్**

భూపాలపల్లి టౌన్ జనవరి 09 మేజర్ న్యూస్ సూర్య:యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తెచ్చిన డ్రాఫ్ట్ యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు అకడమిక్ సిబ్బంది నియామకం, ప్రమోషన్ కోసం కనీస అర్హతలు ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణ కోసం చర్యలు) నిబంధనలు, 2025 ను రద్దు చేయాలని గుగులోత్ సంతోష్ నాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్ౝ మాట్లాడుతూ ఇప్పటికే దేశంలో ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంలో ఉన్న పలు రాష్ట్రాల్లో గవర్నర్లతో విశ్వవిద్యాలయాల నిర్వహణ వారి జోక్యం ఇబ్బందికరంగా మారిందని రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కాలరాస్తు కేంద్ర ప్రభుత్వం ఏకధాటిగా అధికారాల కేంద్రీకరణకై తెచ్చిన ముసాయిదా ఫెడరలిజాన్ని దెబ్బతీస్తుందని



అలాగే కొత్త ముసాయిదా నిబంధనలు మొదటిసారిగా పరిశ్రమ నిపుణులు ప్రభుత్వ రంగ అనుభవజ్ఞులను పాత్ర కోసం పరిగణించటానికి అనుమతిస్తున్నాయని ఇది విద్యావేత్తలను ప్రత్యేకంగా నియమించే దీర్ఘకాల అభ్యాసం నుండి వైదొలిగినట్లు సూచిస్తుందని విద్యా రంగంలో కార్పొరేట్ సంస్కృతిని పరిచయం చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు.

# ఆదాయపు పన్ను నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలి

## హనుమకొండ ఆదాయపన్ను అధికారి సి. మహేందర్ బాబు



హనుమకొండ ప్రతినిధి, జనవరి 09, మేజర్ న్యూస్ సూర్య: ఆదాయం పన్ను నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, రికవరీలు, మినహా యిం పులకు సంబంధించి సమాచారాన్ని సవివరంగా అమలు జరిగేలా చూడాల్సిన బాధ్యత డి.డి.ఓ లపై ఉంటుందని హనుమకొండ ఆదాయపన్ను అధికారి సి. మహేందర్ బాబు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్ తో కలిసి డీడీవో లకు, ఉద్యోగులకు ఆదాయపన్ను రిటరన్స్ దాఖలుపై ఆదాయపన్ను అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాయపన్ను అధికారి మాట్లాడుతూ, ప్రభుత్వానికి ఆదాయపన్ను ముఖ్య ఆదాయ వనరులని, ఆదాయపన్ను క్రింద వసూలయ్యే ప్రతి పైసా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కొరకు ఖర్చవుతుందన్నారు. త్రైమాసిక టీడీఎస్ దాఖలు తప్పనిసరి అని ఆయన అన్నారు. వేతన ఆదాయం కొరకు ఫారం 24క్యూ, వేతనేతర ఆదాయం కొరకు ఫారం 26క్యూ లో టీడీఎస్ లు సమర్పించాలన్నారు. డీడీవోలు క్రిడెన్షియల్ ను రహస్యంగా ఉంచాలని, ఎవ్వరికీ షేర్



చేయవద్దని ఆయన తెలిపారు. బోగస్ పత్రాలతో ఆదాయపన్ను ఎగవేతదారులపై ప్రాసిక్యూషన్ తో పాటు, పెనాల్టీ అధిక మొత్తంలో ఉంటుందని, కఠిన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. ఆదాయపన్ను రిటరన్స్ ఫారం ఐ టీ ఆర్ -1 జూలై 31లోగా ఫైల్ చేయాలన్నారు. కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా డీడీవోలకు ఆదాయపన్ను కు సంబంధించి రిటర్న్స్, త్రైమాసిక, వార్షిక రిటరన్స్ ఎప్పుడు సమర్పించాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం డీడీవోలు సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆదాయ పన్ను అధికారులు, అసిస్టెంట్ ట్రెజరీ అధికారి అన్వర్ హుస్సేన్, ఐ టి ఇన్స్పెక్టర్ అవినాష్, టి.రాజు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రైతుల పెన్నిధి ఎమ్మెల్యే కడియం శ్రీహరి



## సాగు నీటి విడుదలతో హర్షం వ్యక్తం చేసిన రైతులు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు

స్టేషన్ ఘనపూర్, జనవరి 9,మేజర్ న్యూస్(సూర్య): మాజీ ఉపముఖ్య మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామ శివారున గల పంప్ హౌస్ వద్ద దేవాదుల రిజర్వాయర్ మెయిన్ కెనాల్ నుంచి సాగు నీటిని విడుదల చేసిన సందర్భంగా మండలంలోని ఇప్పగూడెం, సముద్రాల గ్రామాల రైతులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.పసుపు, కుంకుమ లతో, పూలతో గోదారి జలాలను ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పెన్నిధి,రైతు బాంధవుడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని అన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న గొప్ప వ్యక్తి ఎమ్మెల్యే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అనిల్ , మాజీ ఉప సర్పంచ్ యాదగిరి, కృష్ణమూర్తి, ఆకుల శ్రీనివాస్, యూత్ నాయకులు



సందీప్ తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి జిల్లా ఆర్టిఓ సంధాని

చిట్యాల జనవరి 9 మేజర్ న్యూస్ ప్రతి వాహన దారుడు సంబంధిత పత్రాలు వెంట ఉంచుకొని రోడ్డు భద్రత నియమాలను పాటించి సురక్షితంగా ప్రయాణించాలని జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి సందాని అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అవగాహన సమావేశం నిర్వహించారు. .ప్రిన్సిపాల్ శ్రీదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి సంధాని, ఎస్ఐ జి శ్రావణ్ కుమార్ లు పాల్గొని మాట్లాడారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికి జైలు శిక్షతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దవుతుందన్నారు. ట్రిపుల్ రైడింగ్ పట్టుబడితే పదివేల జరిమనా, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్ కలిగి ఉండాలని, మైనర్ లు డ్రైవింగ్ చేస్తే వాళ్ళకి వెహికల్ ఇచ్చిన వాళ్ళకి 6 నెలల జైలు శిక్ష పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్, పోలీస్ సిబ్బంది అస్లాం, లింగన్న, నవీన్, రాజు, ప్రసాద్ లు పాల్గొన్నారు.

# పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయం



## ప్రజల అభిప్రాయానికి పోలీసులు విలువ ఇస్తాం ఏటూరు నాగారం. ఏ ఎస్ పి.

ఏటూరునాగారం. జనవరి 9మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయం, పోలీసులు ప్రజల అభిప్రాయాన్ని విలువ ఇవ్వడం జరుగుతుంది. అనే పోస్టర్ ను ఏటూరు నాగారం సబ్ డివిజన్ కేంద్రంలో గురువారం రోజున ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఆవిష్కరించారు.డీజీపీ ఆదేశాల మేరకు ములుగు జిల్లా ఎస్పీ శబరిష్, ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ సూచనల మేరకు గురువారం రోజున ఏటూరు నాగారం సీఐ, ఎస్సై ఆధ్వర్యంలో ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ మొట్ట మొదటిసారిగా. తెలంగాణ పోలీస్. సేవలపై. ప్రజల అభిప్రాయం. సేకరణ. పోస్టర్ ను ఏఎస్పీ ఆవిష్కరించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. పోలీసులు అందిస్తున్న సేవలుపై ప్రజల్లో నేలకొన్న అభిప్రాయాలు తెలియజేయడం కోసం. క్యూఆర్ కోడ్ ను ప్రజలకు అందుబాటులో తీసుకోవడం జరిగిందన్నారు. తమ తమ అభిప్రాయాలను. క్యూఆర్ కోడ్ ద్వారా తెలియజేయాలని సూచించారు. ప్రజా సమస్యలే పరిష్కారం ద్యేయంగా పోలీస్ డిపార్ట్మెంట్ పనిచేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు




ఏటూరు నాగారం సిఐ . అనుముల శ్రీనివాస్, ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్, వాజేడు మండలం పేరూరు ఎస్సై ఎస్ఐ గుర్రం.కృష్ణ ప్రసాద్, వెంకటాపురం సిఐ బండారి కుమార్, వాజేడు ఎస్సై ఎన్.రాజకుమార్ వెంకటాపురం ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో ఆగని భూ అక్రమ నిర్మాణాలు!

### ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్

వెంకటాపురం నూగూరు జనవరి 9 సూర్య మేజర్ న్యూస్ :వెంకటాపురం మండల కేంద్రంలో తహసిల్దారు కి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గురువారంఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ వెంకటాపురం మండల కేంద్రంలో వెంకటాపురం (జెడ్) సర్వేనెం 68,45,69 ప్రభుత్వ భూములలో వలస గిరిజనేతరులు బహుళ అంతస్థులు నిర్మిస్తుంటే రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఎవరిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల కాలంలో కబ్జాదారులు ఏకంగా ప్రభుత్వ భూముల్లోనే వెంచర్లు వేసి క్రయా విక్రయాలకు సిద్ధమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70, పేసా చట్టాలను కఠినంగా అమలు చేయాలని కోరారు.ప్రభుత్వ భూములను రక్షణ కల్పించాల్సిన రెవిన్యూ అధికారులు బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు అక్రమనకు గురవుతున్న రెవిన్యూ అధికారుల్లో చలనం లేకుండా పోయిందని అన్నారు. ప్రభుత్వ భూములు అక్రమనకు గురికాకుండా చర్యలు తీసుకొని అక్కడ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూముల ఆక్రమించిన గిరిజనేతరులపై ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల



ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, పూనెం అర్జున్, బొగ్గుల రాజ్ కుమార్, తాటి నాగరాజు, సూరిటి నవదీప్, తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన రేవూరి రణధీర్ రెడ్డి

పరకాల, జనవరి 09, మేజర్ న్యూస్ సూర్య: ఆత్మకూరు మండలంలోని అక్కంపేట గ్రామానికి చెందిన కోనగంట్ల టోనీ( ప్రనిల్) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర యువజన నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కృష్ణంరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సిలివేరు రాజు మండల యూత్ జనరల్ సెక్రెటరీ సిలివేరు బిక్షపతి, సిలువేరు ప్రసంగి, మాదాసి కుమార్ స్వామి, సిలువేరు భాస్కర్, సిలువేరు వేణు, బొల్లంపల్లి ప్రభుదాస్, సిలువేరు ప్రదీప్, రాచర్ల సురేష్, కంది కమలాకర్ రెడ్డి, రేవుల రాజేష్, దురిశెట్టి శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.



## కేజీబివి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



కాటారం, జనవరి 09, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని కస్తూరిభాగాంధీ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు గురువారం నిర్వహించారు. సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలుపుతూ సాంప్రదాయ బద్దంగా తెలుగుదన ఉట్టిపడేలా దుస్తులు ధరించి సంక్రాంతి పండుగను జరుపుకున్నారు. విద్యార్థులు హరిదాసు వేషధారణ ధరించారు, సాంప్రదాయాలు ముత్యాలతో చిన్నారులు అల్లరించారు. విద్యార్థుల చేత భోగి మంటలు, ముగ్గుల పోటీ, గాలిపటాలు ఎగరవేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చల్ల సునీత మాట్లాడుతూ విద్యార్థులకు పండగల విశిష్టత సాంప్రదాయాలు సాంస్కృతిల గురించి అర్థమయ్యేలా వివరించడం కోసమే ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ, సరిత, అరుణ, సుజాత, మనిమల, స్వప్న, రాజమణి, కవిత, శ్రీలత, లక్ష్మి, శిరీష, రమ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రీడా ఉత్సవాలు



చిట్యాల, జనవరి 9 మేజర్ న్యూస్: స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని ఏబీవీపీ ఆధ్వర్యంలో ఐదు మండలాల క్రీడా పోటీలు గురువారం ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్, ఆర్ఎస్ఎస్ జిల్లా కర్యవహ బుర్ర సదయ్య లు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో చదువు, ఆటల పట్ల శ్రద్ధ వహించాలని, క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని, క్రీడ స్పూర్తి తో ప్రదర్శించి పాఠశాలలకు పేరు తీసుకురావాలని సూచించారు. మత్తు పదార్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవను అలవర్చుకోవాలన్నారు. జాతీయ పునర్నిర్మాణంలో భాగ స్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వాలీబాల్ బాలికల విభాగంలో ప్రథమ బహుమతి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, ద్వితీయ బహు మతి ఎంజెపి లింగాల, కబడ్డీ బాలికలు ప్రథమ బహుమతి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, ద్వితీయ బహుమతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల చిట్యాల, కబడ్డీ బాలికలు కలశాల స్థాయి ప్రథమ టీజీ ఎంఎస్ కోర్కుశాల, ద్వితీయ బహుమతి కేజీబీవీ చిట్యాల, కబడ్డీ బాలురు కశాశాల స్థాయి టీజీ ఎంఎస్ చిట్యాల, ప్రభుత్వ జూనియర్ కలశాల చిట్యాల, వాలీబాల్ బాలురు ప్రథమ బహుమతి, ఎంజెపి మొగుళ్ళపల్లి, ద్వితీయ బహుమతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మొగుళ్ళపల్లి, జట్లు విజయం సాధించాయి. అనంతరం గెలుపొందిన జట్లకు స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్, బుర్ర సదయ్యలు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్ ఇన్చార్జి వేల్పుల రాజ్ కుమార్, నగర కార్యదర్శి బుర్ర అభిజ్ఞ గౌడ్, బుర్ర అవినాష్ గౌడ్, బండ అచ్యుత్, గుర్రపు కృష్ణ, సరిగోమ్ముల శశివర్ధన్, కార్యకర్తలు ఫిజికల్ డైరెక్టర్లు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## భారత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన

# మహనీయుడు స్వామి వివేకానంద



### యువత చేతుల్లోనే దేశ భవిష్యత్

### నేడు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### సిటిజన్ ఫోరం కన్వీనర్ డాక్టర్ నాగబండి విద్యాసాగర్

పరకాల, జనవరి 09, మేజర్ న్యూస్ సూర్య: భారత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహ నీయుడు స్వామి వివేకానంద అని సిటిజన్ ఫోరం కన్వీనర్ డాక్టర్ నాగబండి విద్యాసాగర్ అన్నారు. జనవరి 12న స్వామి వివేకానంద జయం తి నేషనల్ యూత్ డేను పురస్కరించుకొని గురువారం పట్టణంలోని పలు ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు వివేకానంద జీవితము, జాతీయ నిర్మాణంలో యువత పాత్ర అనే అంశం పై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలలో సిటిజన్ ఫోరం కమిటీ సభ్యులు పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సిటిజన్ ఫోరం కన్వీనర్ డాక్టర్ నాగబండి విద్యాసాగర్ మాట్లాడారు. నేడు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి జనవరి 12 న వివేకానంద జయంతి పురస్కరించుకొని వ్యాస రచన పోటీల్లో ప్రతి భ చూపిన విద్యార్థులకు నేడు(శుక్రవారం) ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించను న్నట్లు సిటిజన్ ఫోరం కన్వీనర్ డాక్టర్ నాగబండి విద్యాసాగర్ తెలిపారు. పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంట్రన్స్ వద్ద గల స్వామి వివేకానంద విగ్రహం వద్ద నేడు (శుక్రవారం ) ఉదయం 11 గంటల కు ప్రత్యేక



కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల ఆర్డి ఓ కె. నారాయణ హాజరై ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందచేస్తారని డాక్టర్ నాగబండి విద్యాసాగర్ తెలిపారు. కార్యక్రమంలో కమటీ సభ్యులు ఆర్ పి జయంత్ లాల్, బెజ్జంకి కరుణాకర్, వీరేష్ రావు, పాలకుర్తి తిరుపతి , పున్నం , అశోక్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

స్టేషన్ ఘనపూర్, జనవరి9,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని 7 వ వార్డులో అంగిడి ఎలేంద్ర అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ కుమారుడు ఇల్లందుల రాజనారయణ గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. అదేవిధంగా మాజీ





వార్డు సభ్యుడు కొలిపాక వేణు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగిడి శ్రీనివాస్,అంగిడి సాంబరాజు,అంగిడి సారయ్య,చట్ల రామ్ కన్నా,గట్టు వినయ్, ఇల్లందుల రాజు,గట్టు చిరంజీవి,కొలిపాక సతీష్,గట్టు రఘు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐ హరీష్ కుటుంబానికి స్నేహితుల చేయూత

రేగొండ,జనవరి 09,మేజర్ న్యూస్ (సూర్య): ములుగు జిల్లా వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ గత నెల ఆత్మహత్యకు పాల్పడగా ఎస్ఐ హరీష్ కుటుంబ సభ్యులకు తన బీటెక్ స్నేహితులు గురువారం ఆయన స్వగ్రామమైన వెంకటేశ్వర్ల పల్లిలో ఆర్థిక సాయం అందజేశారు. రూ.1లక్ష ,80 వేల మొత్తాన్ని ఎస్ఐ హరీష్ తల్లిదండ్రులు రామన్న,మల్లికాంబ దంపతులకు 2012-16 కాకతీయ యూనివర్సిటీ, కొత్తగూడెం బీటెక్ స్నేహితులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు రాము, సుమన్, వెంకటేష్, చందు ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ కోసం కలిసికట్టుగా కదిలి రావాలి



చిట్యాల, జనవరి 9 మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మా ర్పీఎస్ కళాకారులు చేపట్టిన వెయ్యి డబ్బులు, లక్ష గొంతుకల యాత్ర గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొడ్డె శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్ ఛార్జ్ అంబాల చంద్రమౌళి మాట్లాడు సబ్బండ కులాల కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 30 సంవత్సరాల క్రితం ఏర్పడిన ఎమ్మార్పీఎస్ వికలాంగులు, వితంతువులు, డప్పు కళాకారులు, ఆరోగ్యశ్రీ రేషన్ కార్డులు అలాంటి పథకాల కోసం పోరాడారని చెప్పారు. మాదిగ ఉపకులాల కోసం ఎస్సీ వర్గీకరణ సాధించే దిశగా మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 7న హైదరాబాద్ లో నిర్వహించే వెయ్యి గొంతులు లక్ష డప్పు లతో భారీ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారుల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బరిగల బాబు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఓనపాకల కుమార్, అంబాల అనిల్ కుమార్, నేరెళ్ల ఓదెలు, జన్నే యుగంధర్, కట్కూరి మొగిలి, పుల్ల ప్రతాప్, మాసు రమేష్, సిరిపెల్లి ఓదెలు, కట్కూరి మొగిలి, దాసారపు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి మండల అధ్యక్షుడిగా రావుల జానకి రావు



మంగపేట, జనవరి 9, సూర్య(మేజర్ న్యూస్):బీజేపీ పార్టీ మంగపేట మండల అధ్యక్షులుగా రమనక్కపేట గ్రామానికి చెందిన రావుల జానకిరావు నియామకం అయ్యారు. ములుగు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి పెసరు విజయ్ చందర్ రెడ్డి , ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం నూతన మండల అధ్యక్షుడుగా జానకి రావుని గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా తన నియామకం పట్ల జానకి రావు హర్షం వ్యక్తం చేసి బీజేపీ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.


## మోడల్ స్కూల్ ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభం

మరిపెడ,జనవరి 09,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ 2025-26 విద్యాసంవత్సరానికి అడ్మిషన్లు ప్రక్రియ ప్రారంభమైందని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎం.డి అక్తరుజ్జమన్ తెలిపారు. అందుకుగాను ఆరవ తరగతి ప్రవేశానికి 100 సీట్లు ఖాళీగా ఉన్నాయని,7 8,9,10 తరగతిలో మిగిలిన సీట్ల కొరకు ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీగా 28.02.2025 అని ఎస్సీ ఎస్టీ బీసీ పిహెచ్సి ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు పరీక్ష ఫీజు 125 గాను ఓసి విద్యార్థులకు 200 రూపాయలను తెలిపారు వీటికి పరీక్ష తేదీ 13.04.2025 అని అన్నారు రిజిస్ట్రేషన్ కొరకు వెబ్ సైట్ Telanganams.cgg.gob.in ఆసక్తిగల విద్యార్థులు ఆన్లైన్ చేసుకొని చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు

## గురుకులాల్లో ఆకస్మికంగా తనిఖీ

### - కామన్ డైట్ మెనూ ప్రకారం భోజనం అందించాలి

### - అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



మరిపెడ,జనవరి 09,మేజర్ న్యూస్(సూర్య): మరిపెడ మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సిల్ జూనియర్ కాలేజ్ బాలురు మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ హెల్పర్ స్కూల్ బాలికల హాస్టల్లను గురువారం మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన స్టోర్ రూమ్,కిచెన్ గది,టాయిలెట్,క్లాస్ రూమ్, స్టడీ రూమ్స్,పరిసరాలను పరిశీలించి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కామన్ డైట్ మెనూ ప్రకారం భోజనం అందించాలని, సంబంధిత హాస్టల్ హెల్పర్ ఆఫీసర్లను ఆదేశించారు. పిల్లలకు అహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలి రాత్రి సమయాలలో విద్యుత్ కు అంతరాయం రాకుండా చూడాలన్నారు.స్వచ్ఛమైన ఆర్యో ప్లాంట్ వాటర్ నీరు అందించాలని షెడ్యూల్ ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి విద్యతో పాటు మానసిక వికాస తరగతులు, క్రీడలు,సాంస్కృతిక, కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

# యుద్ధప్రాతిపదికన వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నాం



### -జిల్లా సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జె.నరేష్

### -గత ఏడాది 3256 సర్వీసుల మంజూరు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 9,మేజర్ న్యూస్ (సూర్య ):తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముకైన రైతులకు ప్రత్యేక కార్యాచరణ అవలంభిస్తూ యుద్ధప్రాతిపదికన వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నామని మహబూబాబాద్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జె.నరేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1-1-2024 నుండి 31-12-2024) వరకు 3256 సర్వీసులను మంజూరు చేశామని తెలిపారు. ఒక డిసెంబర్ నెలలోనే దాదాపు 611 సర్వీసుల మంజూరు చేశామని తెలిపారు.2023 సంవత్సరంతో పోల్చుకుంటే దాదాపు 44%శాతం పెరిగిందన్నారు. వ్యవసాయ సర్వీసుల మంజూరుకు తీసుకోవాల్సిన అన్ని సత్వర చర్యలు తీసుకుంటూ త్వరితగతిన రిలీజ్ చేస్తున్నామని వివరించారు.రైతుల పట్ల నిబ్బద్దత వారి శ్రేయస్సు కోరుకుంటూ వారికి అనుగుణంగా ఎప్పటికప్పుడు అధిక ప్రాధాన్యత ఇస్తూ మంజూరు విషయంలో పెద్దపీటవేస్తున్నామని ఈసందర్భంగా తెలిపారు. వ్యవసాయ సర్వీసుల మంజూరు ప్రక్రియ మొత్తం ఆన్ లైన్ చేయడం ద్వారా ఎప్పటికప్పుడు దరఖాస్తు ఎక్కడ పెండింగ్ ఉన్నది, ఎవరి దగ్గర పెండింగ్ ఉన్నది దానికి గల కారణాలను సవివరంగా అగ్రికల్చర్ పోర్టల్ ( ఆన్ లైన్ )లో చూసుకునే వెసులు బాటు ఉందన్నారు. దీని ద్వారా మంజూరులో ఆలస్యం లేకుండా వేగంగా మంజూరు అవుతున్నాయని అన్నారు. అలాగే ఈ స్టోర్స్ విధానం ప్రవేశపెట్టడం ద్వారా కావాల్సిన మెటీరియల్ ను ఆన్ లైన్ ద్వారా రిజర్వ్ చేసుకొని మెటీరియల్ ను కావాల్సిన సమయంలో తీసుకొని పనులు ప్రారంభించడం వలన వెంటనే మంజూరుకు ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు.పేపర్ పని లేకుండా ఆన్ లైన్ ద్వారా మెటీరియల్ తీసుకునే సౌలభ్యం విద్యుత్ శాఖకు , రైతులకు ఎంతో మేలు చేకురుతుందని చెప్పారు. అలాగే ఒక పనికి సంబంధించిన మెటీరియల్ ఏమైనా మిగిలి ఉంటె వేరే పనికి పేపర్ ట్రాన్సా క్షన్ ద్వారా మార్చుకొనే వెసులుబాటు మొత్తం కూడా ఆన్ లైన్ లోనే చేశామని తెలిపారు. ఈ పద్ధతి వలన క్షేత్ర స్థాయిలో పనిచేసే విద్యుత్ అధికారులకు ఎంతగానో సమయం ఆదా అవుతుందని వివరించారు. విద్యుత్ అధికారులు రైతులకు మరింత చేరువై వారి సమస్యలను పరిష్కరించే దిశగా "పొలంబాట" కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. రైతులకు వ్యవసాయ సర్వీసుల మంజూరుకు అన్ని ఏర్పాట్లు చేసుకొని వెనువెంటనే మంజూరు చేసేందుకు ఆహర్నిశలు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి





### - విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

### - దంతాలపల్లి ఎంఈఓ,ప్రదనోపాధ్యాయు లు శ్రీదేవి

### - పూర్వ విద్యార్థి డాక్టర్ శ్రవణ్ కుమార్

దంతాలపల్లి జనవరి09(సూర్య మేజర్ న్యూస్) జడ్.పి.హెచ్.ఎస్ ముప్పారం కలాన్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు,యం ఈ ఓ శ్రీదేవి అధ్యక్షతన 10వ తరగతి విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాఠశాల పూర్వ విద్యార్థి ,షుగర్ వైద్య నిపుణులు,డాక్టర్ శ్రవణ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు పదివేల రూపాయల విలువ చేసే స్టడీ మెటీరియల్ను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండి ఉపాధ్యాయుల పట్ల విధేయత కలిగి ఇష్టంతో చదివినట్లయితే ఎస్ఎస్సి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడమే కాకుండా తన జీవితంలో ఒక మంచి పౌరులుగా రూపొందుతారని , తన జీవితంలో అత్యున్నత స్థానానికి ఎదుగుతారని అన్నారు.ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి గారు మాట్లాడుతూ డాక్టర్ శ్రవణ్ కుమార్ గారు గత కొన్ని సంవత్సరాలుగా తన దాతృత్వాన్ని కొనసాగిస్తూ పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్నారు.

# పుల్ల ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో నేడు ముగ్గుల పోటీలు



కమలాపూర్ జనవరి 9 మేజర్ న్యూస్ సూర్య :- సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పుల్లా ఫ్యామిలీస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ పుల్ల శ్రీనివాస్ తెలిపారు. ముగ్గుల పోటీల కోసం బస్టాండ్ ఆవరణలో జరుగుతున్న ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆడ బిడ్డ ఈ ముగ్గుల పోటీలలో పాల్గొనాలని కోరారు. ఎనకటికి ప్రతి ఇంటి ముందు పండగలతో సంబంధం లేకుండా తెల్లవారగానే అలుకు సల్లి ముగ్గులు వేసుకునే వారని కానీ ఈ రోజుల్లో మహిళలు ఎవరు ఇంటి ముందు ముగ్గులు వేయడం లేదనే ఉద్దేశంతో మళ్లీ ఎనకటి రోజులను గుర్తు చేయడం కోసమే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్ల కొమరయ్య, పుల్ల యోసేబు, పుల్ల వినోద్ కుమార్, పుల్ల శోభన్ బాబు, పుల్ల ఐలయ్య, మాట్ల కుమారస్వామి, పుల్ల శ్రీనివాస్, పుల్ల కుమారస్వామి, పుల్ల వర్షిత్, పుల్ల కుమారస్వామి, గుంపుల అశోక్ పాల్గొన్నారు.

## వైద్య శిబిరాల ఏర్పాటు ద్వారా ప్రజలకు ఎంతో మేలు







### తహసీల్దార్ రాజు,ఎంపిడిఓబాలరాజు,ఎస్సైరమేష్ బాబు

నెల్లికుదురుజనవరి 9 మేజర్ న్యూస్ (సూర్య)వైద్య శిబిరాలతో ప్రజలకు ఎంతో మేలు జరిగి ఆరోగ్యవంతంగా ఉండేందుకు దోహదపడతాయని తహసిల్దార్ కోడిచింతల రాజు,ఎంపీడీవో బాలరాజు,ఎస్సై చిర్ర రమేష్ బాబులుఅన్నారు. గురువారం మండలంలోని నైనాలలో 'మానుకోట టైమ్స్' డిజిటల్ మీడియా ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ భూక్య ధాన్య నాయక్ స్మారక ఉచిత కంటి వైద్య శిబిరం లయన్స్ క్లబ్ షాద్ నగర్ టౌన్ తో కలసి శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ మహబూబాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ.. న్యూస్ ఛానల్ వార్తలను అందించడమే కాకుండా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.సత్య హాస్పిటల్ కంటి వైద్య శిబిరం నిర్వహించడం పేద ప్రజలకు ఎంతో ప్రయోజనకరమన్నారు.సత్య హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లయన్ రెడ్డినాయక్ స్థానిక పాఠశాలకు కంప్యూటర్ బహుకరిస్తానని హామీ ఇవ్వడం సంతోషకరమన్నారు.ప్రముఖ జనరల్ ఫిజియన్ డాక్టర్ విజయ, డాక్టర్ రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో రోగులను పరీక్షించి మందులు అందజేసి కంటి సర్జరీలకు రెఫర్ చేశారు. మా తాత గారి దాన్య స్పూర్తితో గ్రామాలలో సేవా కార్యక్రమాలు చేస్తానని రెడ్డి నాయక్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో డిజిటల్ మీడియా సిఈఓ బొడ్డు అశోక్,పల్లె దావఖానా వైద్యులు వినీత్,ఏ ఎస్ ఓ ప్రసన్న రెడ్డి,పంచాయతీ కార్యదర్శి గడ్డి అశోక్, ఆస్పత్రి మేనేజర్ బాలు నాయక్,మోహన్,పాఠశాల ఇంచార్జి హెచ్ఎం భూసాని సోమయ్య, ఉపాధ్యాయులు రాజు, ఆర్ఎంపి వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఖమ్మంపాటి యాకయ్య,ఏఎన్ఎం రమా,ఆర్ఎంపి సంగం మండల నాయకులు పీర్ మహమ్మద్, అంగన్వాడీ ఆశ కార్యకర్తలు లక్ష్మీ నరసమ్మ,మహేశ్వరి,కవిత వాలంటీర్లు భగత్,రమేష్ తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప స్వాములకు బిక్ష దాతగా కొప్పు శ్రీను ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి



నెల్లికుదురు జనవరి 9 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని మధనతుర్తి గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు41 రోజుల దీక్ష పూర్తి చేసుకుని గురువారం సీతారామచంద్రస్వామి దేవాలయ ఆవరణంలోనాగేశ్వరరావు గురు స్వామి అయ్యప్పస్వాములకుఇరుముడికట్టగ గ్రామ అయ్యప్పలు శబరిమల యాత్రకు బయలుదేరారు.ఇరుముడి కట్టుకున్న స్వాములతో పాటుసుమారు 200 మందికి కొప్పు శ్రీనివాస్ రాధిక దంపతులు అన్నప్రసాదాన్ని భీక్ష నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వాములుహరి హర పుత్రుని దర్శనం చేసుకుని,స్వామివారి కృప మన గ్రామం పై ఉండేలా దీవించాలనికోరుకోవాలని అన్నారు.అన్నప్రసాద భీక్ష స్వీకరించినస్వాములు కొప్పు శ్రీనివాస్ దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు యాకన్న,సురేందర్, గ్రామస్తులుపయ్యావులబిక్షం ఆలయ ప్రధాన అర్చకులుతదితరులు స్వాములు ఉన్నారు.

## బోడ గుట్ట తండలో సంక్రాంతి ముగ్గుల పోటీలు.



కేసముద్రం,జనవరి 9, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలంలోని పీక్లాతండ శివారు బోడగుట్ట తండా ప్రాథమిక పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినిల తల్లులకు, విద్యార్థినిలకు వేరువేరుగా నిర్వహించిన ఈ పోటీలు అలరించాయి.రంగు రంగుల రంగవల్లులతో పాఠశాల ఆవరణం ఆకట్టుకుంది.తల్లులు, పిల్లలు ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ సంప్రదాయాలు ఉట్టి పడేలా వేసిన ముగ్గులు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. వెంకట్రాం నర్సయ్య, ఉపాధ్యాయులు గనె యాదగిరి,గనె పవన, గ్రామ కార్యదర్శి నివాస్, అంగనవాడి టీచర్ నీల తదితరులు పాల్గొన్నారు .

### కాంగ్రెస్ పార్టీ చిల్లర రాజకీయాలు మానుకోవాలి

### - రాష్ట్ర పార్టీ కార్యాలయం పై దాడిని ఖండించిన బీజేపీ మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి



కమలాపూర్ జనవరి 9 మేజర్ న్యూస్ సూర్య :- బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని బిజెపి మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం పై దాడి చేసిన విషయం రేవంత్ రెడ్డికి తెలుసో లేదో స్పష్టం చేయాలన్నారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ఎవరికైనా ఉంటుందని కానీ కాంగ్రెస్ పార్టీ శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా లా అండ్ ఆర్డర్ చేతిలోకి తీసుకుందని మండిపడ్డారు. భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తాం అన్న కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ విరుద్ధ చేష్టలకు పాల్పడుతుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రశ్నిస్తున్నందుకే కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీ నాయకులపై దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న చిల్లర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని కాంగ్రెస్ పార్టీని పాతాళానికి తొక్కే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. బిజెపి సైనికులు తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీ పీఠలు కదులుతాయి అని హెచ్చరించారు.

### కార్యకర్తల కుటుంబాన్ని పరామర్శించిన రెడ్యానాయక్



దోర్నకల్ జనవరి 09: మేజర్ న్యూస్ (సూర్య)దోర్నకల్ మండలం బోడ్రాయి తండాకు చెందిన రాజూసాధుసతీమణి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన దోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ మాజీ సర్పంచ్ రాజు నాయక్,వెంకన్న,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

### మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి



కేసముద్రం,జనవరి 9, మేజర్ న్యూస్ (సూర్య): కల్వల గ్రామానికి చెందిన కట్ల వెంకన్న బుధవారం మృతిచెందగా విషయం తెలుసుకున్న కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మృతుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అనంతరం అదే గ్రామానికి చెందిన హైమకు మార్కెట్ చైర్మన్ ఇంటర్ సంజీవరెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఆయా కార్యక్రమాలలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, గంట రామ్మోహన్ రెడ్డి, ఒరుగంటి శ్రీనివాస్, యుగంధర్ దొనికని,బొడ్డు బిక్షం, చిరగాని యాదగిరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారుల సంఘం నూతన గ్రామ కమిటీ ఎన్నిక





పరకాల రూరల్ జనవరి 9 మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో డప్పు కళాకారుల సంఘం నూతన గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం డప్పు కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడ విష్ణు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు రామంచ రాజేంద్ర మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7న జరగబోయే లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల మాదిగల ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలని ప్రతి పల్లెలలో ప్రతి ఇంటికి తాళాలు వేసి అధిక సంఖ్యలో పాల్గొని మాదిగల గుండెచప్పుల ధ్వని దేశవ్యాప్తంగా వినిపించేలా గర్జించాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి పల్లి డప్పు కళాకారుల గ్రామ కమిటీ అధ్యక్షులుగా బి విజయకుమార్ మాదిగ ఉపాధ్యక్షులుగా శ్రీపతి తిరుపతి మాదిగ కోయడ నాగరాజు మాదిగలు కార్యదర్శులుగా తిక్క రాజయ్య కోయిల సిద్దు మాదిగలు ప్రచార కార్యదర్శులుగా ఒంటేరు శ్రీను ఎన్ శివప్రసాద్ మాదిగలు మాదిగలు కోశాధికారిగా కొయ్యడ భద్రయ్య మాదిగ కార్యవర్గ సభ్యులుగా కోయడ వెంకటేష్ రేణిగుంట్ల రాజయ్య బొల్లె రాజు మాదిగలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొయ్యడ కుమార్ మాదిగ కామరెడ్డి పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు చిరంజీవి మాదిగ తిరుపతి చంద్రమౌళి అనిల్ రాజ్ కుమార్ మాదిగలు పాల్గొన్నారు...

## పద్మశాలీల ఐక్యతకు,అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు రామా శ్రీనివాస్

### -పద్మశాలీ సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు,జిల్లా బాధ్యులు వేముల వెంకన్న.



కురవి,జనవరి09,మేజర్ న్యూస్ (సూర్య):పద్మశాలీల ఐక్యతకు,అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు రామా శ్రీనివాస్ అని రాష్ట్ర పద్మశాలీ సంఘం వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు,మహబూబాబాద్ జిల్లా బాధ్యులు వేముల వెంకన్న అన్నారు.గురువారం రాష్ట్ర పద్మశాలీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ రామా శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా కురవి మండలం నేరడ గ్రామంలో అమ్మ ఫంక్షన్ హాల్ లో పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షుడు కొండబత్తుల సోమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సమావేశంలో ముందుగా రామా శ్రీనివాస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆకలితో అలమటించే పేద పిల్లలను అక్కున చేర్చుకుని ప్రతి రోజూ వారందరికీ భోజనం పెట్టిన మహనీయుడు రామా శ్రీనివాస్ అని అన్నారు.పద్మశాలీలు ఐక్యంగా ఉండాలనే సంకల్పంతో ఏకాభిప్రాయంగా కాకుండా ప్రజాస్వామ్య బద్ధంగా రాష్ట్ర పద్మశాలీ సంఘాన్ని ఎన్నుకోవాలనే ఉద్దేశ్యంతో గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరి పద్మశాలీల జనాభా గణన చేసి వారికి ఓటు హక్కు కల్పించి ఎన్నుకునే విధంగా కృషి చేసిన మహనీయుడు రామా శ్రీనివాస్ అని కొనియాడారు.ఆయన సంఘానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు.మన మధ్యలో ఆయన లేకపోవడం బాధకరం అన్నారు.వర్ధంతి,జయంతిలు మనుషులకు చేయరని మహనీయులకు మాత్రమే చేస్తారని గుర్తు చేశారు.అంతటి మహనీయుని ప్రథమ వర్ధంతిని నేరడ గ్రామంలో జరుపుటకు కృషి చేసిన నేరడ పద్మశాలీ సంఘానికి ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు,జిల్లా ప్రధాన కార్యదర్శి అల్వాల రామకృష్ణ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెండెం రమేష్,కురవి మండల అధ్యక్షుడు దేవరశెట్టి మల్సూర్, పద్మశాలి సంఘం గౌరవ సలహాదారు కొండబత్తుల యాదగిరి,రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు,పట్టాభి లక్ష్మయ్య,కొండబత్తుల వెంకన్న, మిట్టకోల సత్యనారాయణ,ఉరుకొండ శ్రీరాములు,కాముని కుమారస్వామి,చిన్న గూడూరు మండల అధ్యక్షుడు దాసరి నరేందర్,కేసముద్రం మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, నర్సింహులపేట మండల అధ్యక్షుడు బత్తుల రమేష్,జిల్లా పాత్రికేయ సంఘం అధ్యక్షుడు కొండబత్తిని రవికుమార్,చిట్యాల వీరన్న,దిగిజర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య ఉద్యమాలతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం

**- మాదిగ కులానికి మోసం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం**

**- ఎమ్మార్పీఎస్ మరిపెడ మండలం వైస్ ప్రెసిడెంట్ తప్పెట్ల సురేష్**



మరిపెడ,జనవరి 09,మేజర్ న్యూస్(సూర్య):ఐక్య ఉద్యమాలతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమవుతుందని ఎమ్మార్పీఎస్ మరిపెడ మండలం వైస్ ప్రెసిడెంట్ తప్పెట్ల సురేష్ ఎమ్మార్పీఎస్ నాయకులకు పిలుపునిచ్చారు.గురువారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.భారత అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టు ద్వారా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ ఉప కులాలను మోసం చేస్తున్నాడని అన్నారు,ఆ మోసకారి రేవంత్ ప్రభుత్వం పై ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మాదిగ విద్యార్థులు యుద్ధ సైనికులై ఐక్యంగా ఉద్యమించాలని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగాలను భర్తీ చేస్తూ రేవంత్ రెడ్డి తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు.ఇప్పటికే టీచర్ ఉద్యోగ నియామకాల్లో మాదిగ ఉపకులాలు తీవ్రంగా నష్టపోయాయని అన్నారు. మరల గ్రూప్ వన్,గ్రూప్ టూ, గ్రూప్ త్రీ మరియు హాస్టల్స్ వార్డెన్ తదితర ఇతర ఉద్యోగ నియామకాల పరీక్షలు నిర్వహిస్తూ ఎస్సి కోటాలో ఉన్న ఉద్యోగాలను మాదిగలకు దక్కకుండా మాలలకు దోచిపెట్టే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగలకు ద్రోహం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం పై మాదిగ విద్యార్థులు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణను తక్షణమే రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ తీసుకునే ఉద్యమ కార్యాచరణకి విద్యార్థులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన వెంట ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకన్న,శ్రీను, రఘు,మహేష్ తదితరులు ఉన్నారు.

## దళితులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయ హస్తం రూ. 12 లక్షలు ఇవ్వాలి..

**తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత...**



కేసముద్రం,జనవరి 9, మేజర్ న్యూస్ (సూర్య): దళితులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయ హస్తం కింద రూ.12 లక్షలు అందజేయాలని కె వి పి ఎస్ ఆధ్వర్యంలో గురువారం కేసముద్రం మండల తహసీల్దార్ దామోదర్ కు కె వి పి ఎస్ ,మండల కన్వీనర్ సోమరపు ఎల్లయ్య ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కె వి పి ఎస్ మండల కన్వీనర్ సోమరపు ఎల్లయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం దళితులకు మూడెకరాల చొప్పున భూములు ఇస్తామని చెప్పి అంతంత మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే దళితుల అందరికీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయాసం పథకం కింద 12 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న అంబేద్కర్ అభయ హస్తం ఊసే లేదని అన్నారు. ఇప్పటికీ కొన్ని గ్రామాలలో దళితులకు స్మశానవాటికలు లేవని దళితులకు స్మశాన వాటికలు లేని చోట ప్రభుత్వమే చొరవ తీసుకుని దళితులకు స్మశాన వాటిక కోసం మూడు ఎకరాల భూమి కేటాయించాలని అన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం కేటాయించాలని వీటిని దారి మళ్లించకుండా చూడాలని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో గొడిశాల వెంకన్న ,జల్లే జయరాజు, వేల్పుగొండ సావిత్ర, జాటోత్ వెంకన్న,చంద వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలి




**-తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్**

కురవి జనవరి 9,మేజర్ న్యూస్ (సూర్య ):రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయం లో ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. గురువారం కురవి మండల కేంద్రంలోని సుందరయ్య భవన్ లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మూడ్ శోభన్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ధరణి వల్ల 14 లక్షల మంది రైతులు రెవెన్యూ తప్పుల మూలంగా పాస్‌పుస్తకాలు పొందలేకపోయారని ఆయన అన్నారు. సంవత్సరాలతరబడి రెవెన్యూ కార్యాలయాల చూట్టూ తిరుగుతున్నారని అన్నారు. సాగుదారుల హక్కులు నమోదు చేస్తామని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించినప్పటికీ భూభారతి చట్టంలోని 23 సెక్షన్‌లలో ఎక్కడా పేర్కొనలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో 16 లక్షల మంది కౌలుదారులు, మరో 6 లక్షల మంది సాగుదారులు పట్టాదారులుగా లేకుండా సాగుచేస్తున్నారని,సాగు హక్కు కల్పిస్తే ప్రభుత్వ పథకాలు, పంట రుణాలు, పంటల బీమా వర్తిస్తాయని ఆయన అన్నారు. భూయజమానులతోపాటు, సాగుదారులకు హక్కులు కల్పించాలన్నారు. తహశీల్దార్, ఆర్‌డిఓ, కలెక్టర్, సిసిఎల్‌ఎ కార్యాలయాల వద్ద గతంలో జరిగిన లోపాలను సరిచేసే విధంగా మెమోరాండాలు ఇవ్వాలని ఆయన అన్నారు. ట్రిబ్యూనల్ ఏర్పాటు చేసి గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారుల నియామకానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొని సాగుభూములను, సాగేతరభూములను విడివిడిగా రిజిష్టరు చేయాలని ఆయన అన్నారు. గత రైతులు చేసుకున్న సాదాబైనామా ధరఖాస్తులను ఆమోదిస్తూ అసైన్డ్ భూముల సమస్యలను రెగ్యులరైజ్ చేసి ప్రభుత్వ భూములు(బంచరాయి, పోడు) సాగుచేస్తున్న పేదలతో పాటు, దేవాలయ, వక్ఫ్, ధర్మాదాయ భూములు సాగుచేస్తున్న సాగుదారుల పేర్లు రెవెన్యూ రికార్డులో నమోదు చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రూ.2 లక్షల రుణ మాఫీలో ఇప్పటికి 60 శాతం మాత్రమే విడుదల చేశారని ఇంకా దాదాసు 18 లక్షల మంది రుణమాఫీ కొరకు ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకారం కౌలు రైతులకు ఏటా 12 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . రైతులు అమ్మిన ధాన్యం బకాయిలు రూ.658 కోట్లు, బోనస్ రూ.423 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్, బొబ్బ వెంకట్ రెడ్డి, , సహాయ కార్యదర్శులు నబూరు మధు, మార్తినేని పాపారావు, బడవత్ బుజ్జి, కొత్త వెంకట్ రెడ్డి, పి పుల్లయ్య, జలంధర్, రమేష్, జక్కుల మల్లయ్య, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రంలో సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి



**తండ్రి కృష్ణారెడ్డి, సోదరుడు పురుషోత్తం రెడ్డి జ్ఞాపకార్థం రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్**

**రేపు టోర్నమెంటును ప్రారంభించనున్న ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి**

**కబడ్డీ టోర్నమెంటును విజయవంతం చేయాలని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పిలుపు**

కేసముద్రం ,జనవరి 9, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర సీఎం అనుముల రేవంత్ రెడ్డి సలహాదారులు (ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి తండ్రి వేం కృష్ణారెడ్డి, సోదరుడు వేం పురుషోత్తం రెడ్డి ల జ్ఞాపకార్థం కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ లో జనవరి 11 ,12 ,13 వ తేదీలలో రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై సాయంత్రం 4.00 గంటలకు టోర్నమెంటును ప్రారంభించనున్నారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ను విజయవంతం చేయడంలో భాగంగా గురువారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు అధ్యక్షతన పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ... కేసముద్రం స్టేషన్ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంటుకు క్రీడాకారులు,క్రీడాభి మానులు,ప్రజలు,మండల నాయకులు, జిల్లా నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీలు, వార్డు సభ్యులు ,యువజన కాంగ్రెస్ ,మహిళా కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, వేం కుటుంబ సన్నిహితులు, అభిమానులు హాజరై టోర్నమెంట్ ను జయప్రదం చేయాలని పిలు పునిచ్చారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు రావుల మురళి, సీనియర్ నాయకులు బండారు దయాకర్, బండారు వెంకన్న,కేసముద్రం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు చిదురాల వసంతరావు, మహమ్మద్ అయుబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలేపాక నాగరాజు, సీనియర్ నాయకులు దామర కొండ ప్రవీణ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న,టౌన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నవాజ్ అహ్మద్,మూల భూలోక్ రెడ్డి,పోలేపల్లి వెంకట్ రెడ్డి, గుంటి రామచందర్, కునుకుల రాంబాబు తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ముస్త్యాలపల్లి ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న కుడా చైర్మన్ ఇనగాల...







### ఘన స్వాగతం పలికిన మత గురువులు..

### ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన కూడా చైర్మన్

పరకాల రూరల్ జనవరి 9 మేజర్ న్యూస్: నడికుడ మండలం ముస్త్యాలపల్లి ఉర్సు షరీఫ్ హజ్రత్ సయ్యద్ మదార్ షావలి రైమ తుల్లా అలైహి దర్గా ఉత్సవంలో గురువారం ముఖ్య అతిథిగా వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. దర్గా నిర్వాహకులు మత గురువులు వారిని ఘన స్వాగతం పలికి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.. సాంప్రదాయ బద్ధంగా గంధం తీసుకు వచ్చి మసీదు వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. దర్గాలోని హజ్రత్ సయ్యద్ సమాధులను గంధం, పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా కూడా చైర్మన్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా బేదాభిప్రాయాలు లేకుండా అందరూ పాల్గొని ఘనంగా ఉర్సును నిర్వహించుకోవాలని, ప్రజలు సోదర భావంతో మెలగాలని అన్నారు. దైవం మీద నమ్మకం, మానవులందరూ ఒకటే అన్న భావానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలని.. హజరత్ నేర్పిన సూఫీ తత్వాలు, బోధనలు నేటి ప్రజా జీవనానికి ఎంతో ఆదర్శమని పేర్కొన్నారు.అనంతరం నడికుడ గ్రామానికి చెందిన మోకీడే రాజు కూతుళ్ల సారీ ఫంక్షన్ కి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్



కేసముద్రం,జనవరి 9, మేజర్ న్యూస్ (సూర్య): రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్ అన్నారు. మండలంలోనికాట్రపల్లి గ్రామంలో పీఏసీ ఎస్ దన్నసరి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ముగింపు సమావేశం గురువారం నిర్వహిం చారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రు నాయక్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రం ఇంచార్జి జల్లే మహేష్ ఆధ్వర్యంలో రికార్డు స్థాయిలో ధాన్యం 25 వీళ్ళ బస్తాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు ప్రభుత్వము ఇచ్చిన హామీల్లో భాగంగా ఒక క్వింటాలకు 500 బోనస్ తో సహా నగదు రైతుల అకౌంట్లో జమ చేస్తూ ఎన్నడు లేని విధంగా రైతుల కళ్ళల్లో సంతోషం చూస్తూ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని దస్రు నాయక్ అన్నారు.గతంలో రైతుల ధాన్యం లో నుండి ఒక క్వింటాలకు ఐదు కిలోల చొప్పున తరుగు పేరుతో దోపిడి చేస్తూ తేమ శాతం,తాలు ఉందని కటింగ్ చేస్తూ రైతులను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల వద్దు కాంటాలు కాగానే సంబంధిత మిల్లులకు ప్రభుత్వమే వాహనాల ద్వారా రైతులకు ఎలాంటి రవాణా ఇబ్బందులు లేకుండా సరఫరా చేస్తూ సకాలంలో రైతులను ఆదుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు కృతజ్ఞతలు తెలియజేస్తు న్నారని టీపీసీసీ సభ్యులు దస్రూ నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతులకు అండగా ఉంటూ మార్కెట్ యాజమాన్యం కు సహకరించిన రైతు, హమాలీ,కూలీలకు ధన్యవాదాలు తెలియ జేస్తూ శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సింగిల్ విండో డైరెక్టర్ జల్లి ఏలియా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరికొండ మల్లయ్య, టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎదురబోయిన సూరయ్య, జల్లి రవీందర్ ,అడప రవీందర్ తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

## -ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు పంతం విజయేందర్



దంతాలపల్లిజనవరి09సూర్య (మేజర్ న్యూస్) మండలం హైదరాబాదులో జరిగే జర్నలిస్ట్ యూనియన్ రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం చేయాలని మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు పంతం విజయేందర్ పిలుపునిచ్చారు జనవరి10, ఏబిసిడి వర్గీకరణకై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఫిబ్రవరి7 చేపట్టబోయే వేల గొంతులు లక్ష డప్పుల దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతంకై ఆదేశాల శుక్రవారం 10 గంటలకు జర్నలిస్ట్ యునిన్ ల రౌండ్ టేబుల్ హైదరాబాదులో జరిగే మాదిగ జర్నలిస్టు యూనియన్ రౌండ్ టేబుల్ సమావేశాన్నీ నిర్మావశిస్తున్నట్లు తెలియజేసారు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరగనున్నట్లు తెలియజేశారు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మరియు మహా జన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మాదిగ జర్నలిస్ట్ యూనియన్ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో పంతం సురేందర్ మిడతపల్లి సురేందర్ వెంకన్న ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు